## విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



## టీవీ రిపోర్టర్లు కావలెను

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు  బుధవారం 22-10-2025  సంపుటి : 11  సంచిక : 250  పేజీలు : 8  వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

### ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి
### ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో మోడీ ప్రస్తావన



న్యూఢిల్లీ,అక్టోబర్21: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దావన్నారు. ఈ ప్రయత్నా లన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

### విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం
### సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక
### పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి
### ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ
### డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి
### పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి





అమరావతి,అక్టోబర్21: ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ పనిచేయాల్సిన అవసరముందని సిఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటేనే కఠినంగా ఉంటారను కుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికారులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు లక్ష్మీనాయుడు హత్యకేసు విచారణ

### నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు
### శాంతిభద్రతలపై సిఎం చంద్రబాబు సీమక్ష
### నాయుడు కుటుంబానికి రెండెకరాల భూమి..5లక్షల నగదు పరిహారం



అమరావతి,అక్టోబర్ 21: నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రులు అనిత, నారాయణ, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే, ఉన్నాతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. లక్ష్మీనాయుడు హత్య ఘటన అమానవీయం, అమానుషమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసు విచారణ వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామం ఘటనలో చనిపోయిన తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబానికి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుని భార్యకు రెండెకరాల భూమితో పాటు రూ.5 లక్షల నగదు, ఇద్దరు పిల్లలకు రెండెకరాల చొప్పున భూమితో పాటు రూ.5లక్షల నగదు ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలని ఆదేశించారు. లక్ష్మీనాయుడి పిల్లల్ని చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. కారు దాడిలో గాయపడిన పవన్‌కు 4 ఎకరాలు, రూ.5లక్షల నగదు, భార్గవ్‌కు రూ.3లక్షల పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించారు. లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, 5 లక్షల నగదు పరిహారం ప్రకటించింది. లక్ష్మీ నాయుడు పిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌లకు కూడా పరిహారం ఇవ్వనున్నారు. శాంతిభద్రతలపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ సహా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా కందుకూరులో జరిగిన లక్ష్మీనాయుడు హత్యను సీఎం చంద్రబాబు ఖండించారు. ఈ ఘటన అమానుషం, అమానవీయం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని ఆదేశించారు. ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు చేయాలని మంత్రులకే చెప్పారు. కారు దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని సీఎం చెప్పారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని సీఎం తెలిపారు. భార్గవ్‌కు రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు. లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పీపీని నియమించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

# ఏపీకి గూగుల్.. తమిళనాడులో రచ్చపై స్పందించిన మంత్రి లోకేష్..



గూగుల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. గూగుల్ కంపెనీ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. కొద్దిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ వైజాగ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్‌ను అద్భుతమైన నగరం అంటూ ప్రశంసలు కురిపించారు. అయితే, ఏపీలో గూగుల్ కంపెనీ డేటా సెంటర్ ఏర్పాటు చేయటంపై తమిళనాడులో రచ్చ మొదలైంది.అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకేల మధ్య రచ్చ జరుగుతోంది. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. సుందర్ పిచాయ్ తమిళ వ్యక్తి అయినప్పటికీ గూగుల్ పెట్టుబడులను ఏపీలో పెడుతున్నాడని, స్టాలిన్ సర్కార్ పెట్టుబడులు తేలేకపోయిందని ఏఐఏడీఎమ్‌కే విమర్శలు చేస్తోంది. తమిళనాడులో జరుగుతున్న ఈ రచ్చపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశారు.ఆ వీడియోలో ఏఐఏడీఎంకే నాయకుడు మాట్లాడుతూ.. 'గూగుల్ కంపెనీ ఆంధ్రాలో పెట్టుబడులు పెడుతోంది. ఆ గూగుల్ కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మన మధురైకి చెందిన వాడు. ప్రభుత్వం గూగుల్‌కు అవకాశం ఇచ్చి ఉంటే మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చేవి' అని అన్నారు. దీనిపై అధికార పార్టీ నాయకుడు స్పందిస్తూ..'జయ లలిత నిర్లక్ష్యం కారణంగానే చాలా కంపెనీలు ఆంధ్రాకు వెళ్లిపోయాయి' అని అన్నారు. డీఎంకే, ఏఐఏడీఎంకే నాయకుల కామెంట్లపై నారా లోకేష్ స్పందిస్తూ.. ' సుందర్ పిచాయ్ ఏపీని కాదు.. భారత్‌ను పెట్టుబడుల కేంద్రంగా ఎంచుకున్నారు' అని స్పష్టం చేశారు.

# కోనసీమ బాణాసంచా పేలుడు ఘటన

### మృతుల కుటుంబాలకు 15 లక్షల చొప్పున పరిహారం
### సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

అమరావతి,అక్టోబర్21: అంబేద్కర్ కోనసీమ జిల్లా పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుతో భేటీ అయిన హోం మంత్రి అనిత, అధికారులు సురేష్, ఆకే రవికృష్ణ బాణసంచా పేలుడు ఘటనకు సంబంధించిన నివేదికను సీఎంకు అందించారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మంది కార్మికులు మెటీరియల్ మాన్యుఫాక్చరింగ్ చేశారని, హార్డ్ మెటీరియల్ వాడటం వల్లే స్పార్క్ వచ్చి, మాన్యుఫాక్చరింగ్ జరుగుతున్న ప్రాంతంపై పడిందని నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఏ మాత్రం నిబంధనలు పాటించలేదని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదికను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, లైసెన్సు ఇచ్చే ముందు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. ఉండాలని స్పష్టం చేశారు. ఎక్స్ ప్లోజివ్ మెటీరియల్ పై నియంత్రణ కోసం ఇక నుంచి ఆన్ లైన్ ద్వారానే కొనుగోళ్లు జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి బాణసంచా కోసం ఉపయోగించే పదార్థాల కొనుగోళ్లు, తయారీపై పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

# లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం

### ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య
### నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం
### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి
### భీమవర్ డిఎస్పీపై డిప్యూటి సిఎం ఆరాలో తప్పులేదని వ్యాఖ్య

అమరావతి,అక్టోబర్21:కందుకూరులో లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాం అని తెలిపారు. ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య జరిగిందని, నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం అని చెప్పారు. 'కందుకూరులో లక్ష్మీ నాయుడు హత్య బాధాకరం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారాయణతో కలిసి తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాము. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కుటుంబ నేపథ్యం అంతా చూశాం. హత్య కేవలం ఆర్థిక లావాదేవీల కారణంగానే జరిగింది. మంచి స్నేహితులుగా ఉండి వ్యాపారం చేసుకున్నారు. చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మీ నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాం' అని హోంమంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పులేదు అని, తనకు



# భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

### తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం
### ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిని డిప్యూటి సిఎం పవన్

అమరావతి,అక్టోబర్ 21: భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు.అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

# సంపాదకీయం

బుధవారం 22-10-2025

## బ్రహ్మోస్ దబిడిదిబిడే

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత శక్తి ప్రపంచానికి తెలిసింది. ఇదే సమయంలో మిత్రులు ఎవరో.. శత్రువులు ఎవరో భారత్‌కు అర్థమైంది. మన చుట్టూనే శత్రువులు ఉన్నారని గుర్తించిన భారత్.. ఆయుధాల తయారీపై దృష్టి పెట్టింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సరికొత్త టెక్నాలజీతో ఆయుధాలు రూపొందిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో కీలకపాత్ర పోసించిన బ్రహ్మోస్ క్షిపణిని మరింత శక్తివంతంగా మారుతోంది. శబ్ద వేగాన్ని మించిపోయే బలమైన సూపర్‌సోనిక్ మిసైల్ ఇది. శత్రు శిబిరాలను క్షణాల్లో ధ్వంసం చేసే దీనిది ప్రత్యేకత. ఇప్పుడు భారత రక్షణ శాస్త్రవేత్తలు దాని దూరప్రయాణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశలో ముందుకెళ్తున్నారు.ప్రస్తుతం ఉన్న 450 కిలోమీటర్ల పరిధిని 800 కిలోమీటర్లకు విస్తరించేందుకు పరీక్షలు జరుగుతున్నాయి. కొత్త వేరియంట్‌ను 2027 నాటికి సైనిక వినియోగంలోకి తెచ్చేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. దాదాపు అన్ని హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్లు పూర్తయి, ఇప్పుడు ఎలక్ట్రానిక్ నావిగేషన్ సిస్టమ్ పరీక్షల దశలో ఉంది. ఈ పరీక్షలు విజయవంతమైతే, బ్రహ్మోస్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన ఎయిర్?టు?సర్ఫేస్ ఆయుధాలలో ఒకటిగా మరింత స్థానం సంపాదిస్తుంది.సముద్ర ఆధారిత బ్రహ్మోస్ వెర్షన్‌తో మొదట ఈ సాంకేతిక రూపాంతరం మొదలుకానుంది. నౌకాదళానికి ఉపయోగించే ఫైర్ కంట్రోల్ సిస్టమ్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ఆధారంగా రేంజ్ పెంపు సాధ్యమవుతుందని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్మీ వేరియంట్‌ను తరువాత, చివరగా వాయుసేనకు అనువైన మోడల్‌ను అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఇదే సమయానికి ఆయుధ మోడ్యూల్‌లో పెద్దగా మార్పులు చేయకుండా సామర్థ్యం పెంపు సాధనమే ప్రధాన లక్ష్యంగా ఉంది.ఇక గగనతలంలో భవిష్యత్ యుద్ధానికి సిద్ధమవుతూ, "అస్త్ర" సిరీస్ క్షిపణుల శక్తివృద్ధి వేగంగా సాగుతోంది. అస్త్ర మార్క్?2 పనితీరును 160 నుంచి?280 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించనున్నారు. కొత్త రామ్‌జెట్ ఇంజిన్‌తో నిర్మితమవుతున్న అస్త్ర మార్క్?3 350 కిలోమీటర్ల రేంజ్ కలిగి ఉండనుంది. ఈ క్షిపణులు బియాండ్ విజువల్ రేంజ్ యుద్ధ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. భారత వాయుసేన, సుఖోయ్?30 ఎంకెఐ, తేజస్ యుద్ధవిమానాల్లో వీటిని అమర్చే ప్రణాళికలో ఉంది.ఈ కొత్త పరిణామాలతో భారత్‌కి విదేశీ దిగుమతులపై ఆధారపడే అవసరం తగ్గనుంది. రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌ల వంటి దేశాల నుంచి బీవీఆర్ ఆయుధాల దిగుమతి తగ్గి, స్వదేశీ అభివృద్ధికి బలం చేకూరుతుంది. దీని వల్ల భారత్ 'రక్షణాత్మక స్వయం సమృద్ధి' దిశగా మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది.ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతుంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో పాకిస్తాన్ దేశంలో లభ్యమవుతున్న అరుదైన వనరులను తవ్వే బాధ్యత అమెరికా కంపెనీలకు అప్పగిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో లంచ్ చేశారు. శ్వేత సౌధంలో ఏకాంతంగా మాట్లాడారు. ఆ తర్వాత పాకిస్తాన్ దేశాన్ని గొప్పగా కీర్తించారు. అమెరికా కంపెనీలు పాకిస్తాన్ దేశంలో అడుగుపెడితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాదానికి అమెరికా బలమైన ఉదాహరణ. అటువంటి అమెరికా పాకిస్తాన్లో అడుగుపెడితే.. ఏ ఒక్క సహజ వనరును కూడా వదిలిపెట్టకుండా తవ్వుకొని తీసుకెళ్తుంది. ఇంత బిచ్చం మొహం మీద వేసినట్టు.. పాకిస్తాన్ చేతిలో చిల్లర వేస్తుంది.అమెరికా కంపెనీలు వస్తుండడం.. ట్రంప్ నుంచి బలమైన వర్తమానం అందడంతో పాకిస్తాన్ ఆనందానికి అవధులు లేవు. అందువల్లే మనతో యుద్ధం చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. న్యూక్లియర్ బాంబులు ఉన్నాయని.. తమను రెచ్చగొడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరిస్తోంది. అంతేకాదు సింధు నది మీద భారత్ కడుతున్న ప్రాజెక్టులను నేలమట్టం చేస్తామని వార్నింగులు కూడా ఇస్తోంది.. వీటికి సరైన స్థాయిలోనే భారత్ బదులు చెప్పింది. తిక్క తిక్క వేషాలు వేస్తే తోకలు కత్తరిస్తామని హెచ్చరించి. ఇంకోసారి ఇలాంటి లేకి మాటలు మాట్లాడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గట్టి స్వరంతోనే కౌంటర్ ఇచ్చింది. అయితే ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాకిస్తాన్ కు మరోసారి గట్టి హెచ్చరికలు పంపారు. ఈసారి ఏకంగా భస్మీ పటలం చేస్తామని డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో రూపొందించిన తొలి విడత బ్రహ్మోస్ మిసైల్స్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్లోని ప్రతి అంగుళం మా బ్రహ్మోస్ మిసైల్స్ రేంజ్ లోనే ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా బ్రహ్మోస్ రేంజ్ ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఆపరేషన్ సిందూర్ అనేది ట్రైలర్ మాత్రమే. దానిద్వారా మన శత్రువుకు సత్తా ఏమిటో చూపించాం. పాకిస్తాన్ దేశానికి జన్మనివ్వగలిగిన ఇండియా.. అవసరమైతే ఏమైనా చేస్తున్నారని నిరూపించింది. అందువల్లే పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉంటే మంచిది. అనవసరంగా మా దేశాన్ని గెలికితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని" కేంద్ర రక్షణ శాఖ మంత్రి హెచ్చరించారు.కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేసిన హెచ్చరికల నేపథ్యంలో పాకిస్తాన్ దేశానికి మరో షాక్ తప్పదా అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే పాకిస్తాన్ దేశం ఇప్పటికే అంతర్యుద్ధంతో ఇబ్బంది పడుతోంది. ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ దేశానికి చుక్కలు చూపిస్తోంది. పాకిస్తాన్ సైనికులను దారుణంగా హతమార్చుతోంది. సరిహద్దుల వద్ద ఆఫ్ఘనిస్తాన్ భీకరంగా కాల్పులు జరుపుతోంది.

# బీసీ ఉద్యమానికి అండగా...వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్

హైదరాబాద్, అక్టోబరు 21, )తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉ ద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని చూస్తున్నది.నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది.రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం




బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది.సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది.ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి.బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి.గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది.దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉ పయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉ త్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.

# మరో ఉప ఎన్నికల వేడి

హైదరాబాద్, అక్టోబరు 21, హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంది. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు చేరడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్ అనర్హత వేటుపై విచారణ జరుగుతుండగా,, ఈ నిర్ణయం కొత్త వివాదాలకు తెరలేపింది. ఇది ఖైరతాబాద్‌లో మరో ఉప ఎన్నికకు సంకేతమా? అనే చర్చ మె?దలైంది.హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉప ఎన్నిక జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా.. నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు గడగడపకు వెళుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ 40 మంది అగ్ర నాయకులతో కూడిన ఈ జాబితాను విడుదల చేశారు.ఈ జాబితాలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు ఉన్నారు. సీనియర్ నేతలైన జానారెడ్డి, రేణుకా చౌదరి, సంపత్ కుమార్, రాములు నాయక్, అంజన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి, వీ. హన్మంతరావు, అజారుద్దీన్, విజయశాంతి, బాబా ఫసీయద్దీన్ వంటి ప్రముఖులకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఈ బృందం జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయనుంది.అయితే ఈ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఒక పేరు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దానం నాగేందర్ పేరును కూడా కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించడం చర్చనీయాశంగా మారింది. దానం నాగేందర్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి.. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ సికింద్రాబాద్ నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

అయితే పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ చేపట్టారు.బీఆర్ఎస్ ఈ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తోంది. తాజాగా దానం నాగేందర్ పేరును స్టార్ క్యాంపెయినర్‌గా చేర్చడం ద్వారా 'ఫిరాయింపుల వివాదం' మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నిర్ణయం ద్వారా దానం నాగేందర్ అనర్హత వేటుకు గురైతే.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి మరో ఉ ప ఎన్నికకు కూడా కాంగ్రెస్ సిద్ధమేనని పరోక్షంగా హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ ఉప ఎన్నిక ప్రచారంలో దానం నాగేందర్ పాత్ర.. ఫిరాయింపుల అంశాన్ని మరింత వేడెక్కించే అవకాశం ఉంది

# ఒక్కో షాపుకు 400 దరఖాస్తులు

## 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు

హైదరాబాద్, అక్టోబరు 21, తెలంగాణ రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుదారులు పోటెత్తడంతో ఎక్సైజ్ శాఖకు ఊహించని ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉ న్న మొత్తం రెండు వేల ఆరు వందల ఇరవై మద్యం దుకాణాల కోసం 89,344 దరఖాస్తులు అందినట్లు అధికారులు ఆదివారం నాడు అధికారికంగా ప్రకటించారు. నిజానికి.. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నాటికే ముగియాల్సి ఉంది.ఆఖరు రోజున బీసీ రిజర్వేషన్ల కోసం ఓబిసి జేఏసీ బంద్‌కు పిలుపునివ్వడంతో.. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గడువును పొడిగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంలో కూడా చివరి రోజున దాదాపు యాభై వేల దరఖాస్తులు వచ్చిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్.. దరఖాస్తు గడువును ఈ నెల అక్టోబర్ 23వ తేదీ వరకు పెంచుతున్నట్లు తెలియజేశారు. మద్యం దుకాణాల నిర్వాహకుల ఎంపిక ఈ నెల అక్టోబర్ 27వ తేదీన లాటరీ పద్ధతిలో జరుగుతుందని అధికారులు వెల్లడించారు.ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలోని మద్యం దుకాణాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది. నగరంలోని ఆరు వందల పదిహేను దుకాణాల కోసం ఏకంగా ముప్పై ఒక్క వేల ఐదు వందల ముప్పై నాలుగు దరఖాస్తులు వచ్చాయి. శంషాబాద్ డివిజన్‌లో 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు, సరూర్ నగర్ డివిజన్‌లో 134 దుకాణాలకు ఏడు వేల ఐదు వందల తొంభై ఐదు దరఖాస్తులు అందాయి. ఇక ఖమ్మం, నల్గొండ, సంగారెడ్డి వంటి జిల్లా డివిజన్లలో కూడా ప్రతి దుకాణానికి సగటున ఇరవై ఐదు నుండి నలభై వరకు దరఖాస్తులు రావడం, ఈ వ్యాపారంలో ఉన్న అపారమైన లాభదాయకతను స్పష్టం చేస్తోంది. ఈ భారీ సంఖ్యలో అందిన దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రుసుముల రూపంలో వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

# సీఎంగా ఆయనకే మద్దతు

## కానీ...స్థానిక ఎన్నికల్లో మాత్రం..

హైదరాబాద్, అక్టోబరు 21, బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్ గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఏప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటముల విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు..పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు.

# హైదరాబాద్‌లో మారుతున్న ఐటీ స్వరూపం

హైదరాబాద్, అక్టోబరు 21, హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో స్వర్ణయుగం ముగిసి, ఒత్తిడి పెరిగింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, కృత్రిమ మేధస్సు రాకతో ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి ఏర్పడ్డాయి. టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఖర్చులను తగ్గించుకోవడానికి.. ఏఐ లో పెట్టుబడులు పెంచడానికి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోనిదే ఉద్యోగ భద్రత కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. హైదరాబాద్ నగరంలోని ఐటీ ఉద్యోగుల జీవితం ఒక సుస్థిర స్వర్ణయుగంలా ఉండేది. వారానికి ఐదు రోజులు మాత్రమే పని.. భారీ వేతనాలు.. తరచూ బోనస్‌లు, వేతన పెరుగుదల వంటి అద్భుత అవకాశాలు ఉండేవి. కంపెనీలు మారితే చాలు, జీతాలు ఆకాశాన్ని తాకేవి. వివాహ సంబంధాల కోసం ఐటీ ఉద్యోగుల వెనుక క్యూ కట్టేవారు. కానీ.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది.మారుతున్న ఆర్థిక పరిస్థితులు , సాంకేతిక సేవలకు తగ్గిన గిరాకీ కారణంగా, హైదరాబాద్ ఐటీ పరిశ్రమ కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి వంటి సవాళ్లు ఉద్యోగులలో భయాన్ని పెంచుతున్నాయి. కోర్ ఇంజనీరింగ్ విభాగాలలో డిమాండ్ తగ్గడంతో.. బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో సాఫ్ట్‌వేర్ రంగం వైపు మళ్లుతున్నారు. నైపుణ్యాలు లేకపోయినా, కోర్సులు చదివే వారి సంఖ్య పెరుగుతున్నా.. అందుకు తగ్గ ఉద్యోగాలు మార్కెట్‌లో లేకపోవడంతో హైదరాబాద్‌లో నిరుద్యోగం పెరిగి, యువతలో నిరాశ ఆవహిస్తోంది.సాంప్రదాయకంగా హైదరాబాద్ స్థిరమైన ఉద్యోగాలకు కేంద్రంగా ఉండేది.

# శివకేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం

## -హిందువులందరికీ కార్తికమాస ప్రారంభ శుభాకాంక్షలు




( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కార్తీక మాసము తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల, పౌర్ణమి రోజున కృత్తిక నక్షత్రము (అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసిన రోజు) కావున ఈ నెల కార్తీకము.హిందువులకు ఈ నెల శివుడు మరియు విష్ణువు లిద్దరి పూజ కొరకు చాలా పవిత్రమైనది. ఈ కార్తీకమాసము స్నానములకు మరియు వివిధ వ్రతములకు శుభప్రథమైనది.స్కంద పురాణంలో ఈ విధంగా పేర్కొనబడినది:న కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్,న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్.అర్థం: కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు; సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు; వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు; గంగానది వంటి ఇతర నదేదీ లేదు.ధార్మిక యోచనలు కలిగిన ప్రజలు ఏకభుక్తము, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి దగ్గర దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి, దీపదాన ఫలితాన్ని పొందవచ్చును.కార్తీక మాసంలో ఉభయ పక్షములందు అనేక వ్రతములు ఉన్నాయి. అయ్యప్ప దీక్ష ఈ నెలలో ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది.చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనం. కార్తీక మాసము అత్యంత పవిత్రమైంది. మహిమాన్వితమైంది. శివ కేశవులకి ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో దేశం నలుమూలలా ఉన్న ఆలయాలలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభీష్టాలను తీరుస్తాడు అందుకే ఆ స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియః శివః' శివునికి అలంకారాలతో రాజోపచారములతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడ్ని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగ చేస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని శ్రీవృక్ష పత్రములతో (బిల్వదళములు) పూజించిన స్వర్గమున లక్ష సంవత్సరములు జీవించును. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండురూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయం ఈ ప్రదోషకాలంగా చెప్పబడింది. ప్రదోషకాలంలో శివారాధన, శివదర్శనంచేసుకుంటే శివుని అనుగ్రహానికి పాత్రులగుదురు. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. అష్టోత్తర లింగార్చన, మహా లింగార్చన, సహస్ర లింగార్చన ఉత్తమోత్తమమైన అర్చన. ఈ మాసంలో ఈ అర్చనలు చేస్తే సంవత్సర మొత్తం చేసిన ఫలాన్నిస్తాయి. తులసి దళాలతో శ్రీ మహావిష్ణుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం అని శాస్త్ర వచనం. ఈ మాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణ వ్రతం, విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈ మాసం ఉత్కృష్టమైంది. కార్తిక మాసంలో ఏమంత్ర దీక్ష తీసుకున్నా మంచి ఫలితాలను ఇస్తుందని శాస్త్ర వచనం. 'కార్తిక పురాణం' రోజుకో అధ్యాయం పారాయణ చేయడం శుభకరం. ఈ మాసం మొదటినుండి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీక నదీ స్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడి ఉంది. నదీ జలాలు కొండలలోను, కోనలలోను, చెట్టు పుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈ మాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరానుగ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు. మాసమంతా స్నాన విధిని పాటించలేని వారు పుణ్య తిథులలోనైనా స్నానం ఆచరించాలి. కార్తీక మాసం మొదలునుండే 'ఆకాశదీపం' ప్రారంభమవుతుంది. ఉభయ సంధ్యలలో గృహమందు, పూజామందిరంలోను, తులసి సన్నిధిలోను, ఆలయమలలో దీపారాధన, ఇహ, పర సౌఖ్యాలను కలగచేస్తుంది. ఈ మాసం దీపారాధనకి ప్రశస్త్యం. దీపదానమందు ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమము. ఏకాదశి అత్యంత విశేషమైనది. 'ఉత్థానైకాదశి' కార్తీక శుద్ధ ద్వాదశి కార్తీక పౌర్ణమి లాంటి దినాలు ప్రశస్తమైనవి.

# క్లౌడ్ స్టోరేజ్ సేఫ్టీ ఎంత

హైదరాబాద్, అక్టోబరు 21, నేటి డిజిటల్ యుగంలో, ప్రతి ఒక్కరికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, యాప్ డేటా పుష్కలంగా ఉంటాయి. అయితే, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో పరిమిత స్టోరేజ్ కారణంగా.. ప్రతిదీ ఒకే చోట నిల్వ చేయడం అసాధ్యం. క్లౌడ్ స్టోరేజ్ ఆధునిక, సురక్షితమైన పరిష్కారంగా ఉద్భవించింది. క్లౌడ్ స్టోరేజ్ అంటే మీ డిజిటల్ ఫైల్‌లను ఇంటర్నెట్ ద్వారా రిమోట్ సర్వర్‌లో నిల్వ చేయడం. దీని అర్థం మీ ఫోటోలు, వీడియోలు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో కాకుండా కంపెనీ డేటా సెంటర్‌లో నిల్వ చేయడం. ఈ డేటా సెంటర్ వేలకొద్దీ శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్‌లతో రూపొందించడం జరిగింది. ఇవి మీ డేటాను సురక్షితంగా ఉంచుతూ 24 గంటలూ పనిచేస్తాయి.మీరు గూగల్ డ్రైవ్, ఐక్లౌడ్, డ్రాప్ బాక్స్ వంటి క్లౌడ్ సేవను ఉపయోగించినప్పుడు, మీ ఫైల్ ఇంటర్నెట్ ద్వారా ఆ కంపెనీ సర్వర్‌లకు వెళుతుంది. అక్కడ, ఫైల్ చిన్న డేటా బ్లాక్‌లుగా విభజించబడి బహుళ సర్వర్‌లలో నిల్వ చేయడం జరుగుతుంది. ఒక సర్వర్ సాంకేతిక వైఫల్యాన్ని ఎదుర్కొంటే, మీ డేటాను మరొక సర్వర్ నుండి సులభంగా తిరిగి పొందగలిగేలా ఇది పని చేస్తుంది. దీనిని డేటా రిడెండెన్సీ అంటారు. తరువాత, మీరు అదే ఫైల్‌ను మళ్ళీ తెరిచినప్పుడు, సిస్టమ్ ఈ డేటా బ్లాక్‌లన్నింటినీ కలిపి మీకు పూర్తి ఫైల్‌ను చూపుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు కొన్ని సెకన్లు పడుతుంది. మీ ఫైల్ అక్కడే ఉన్నట్లు, క్లౌడ్‌లో సురక్షితంగా ఉన్నట్లు మీకు అనిపిస్తుంది.క్లౌడ్ కంపెనీలు తమ సర్వర్లలో నిల్వ చేసిన డేటాను ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ఉపయోగించి రక్షిస్తాయి. దీని అర్థం మీ ఫైల్‌లు కోడెడ్ రూపంలో నిల్వ చేయడం జరుగుతుంది. వీటిని తెలియని వారు చదవలేరు. యాక్సెస్ చేయలేరు. లాగిన్ ఆధారాలు, యాక్సెస్ అనుమతులు ఉన్న వినియోగదారులు మాత్రమే ఫైల్‌లను తెరవగలరు. అదనంగా, కంపెనీలు బహుళ-పొర భద్రత, ఫైర్‌వాల్‌లు, సాధారణ బ్యాకప్ వ్యవస్థలను ఉపయోగించి డేటా హ్యాకింగ్ లేదా నష్టం నుండి రక్షించినట్లు నిర్ధారించుకుంటాయి.వేగవంతమైన, నమ్మదగిన సేవలను అందించడానికి క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో తమ డేటా సెంటర్లను నిర్మించారు. ఉదాహరణకు, గూగుల్ అమెరికా, సింగపూర్, ఐర్లాండ్, భారతదేశం వంటి దేశాలలో డేటా సెంటర్లను కలిగి ఉంది. అదేవిధంగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా వారి స్వంత విస్తారమైన సర్వర్ నెట్‌వర్క్‌లను కలిగి ఉన్నాయి. ఇవి 24 గంటలూ డేటాను నిల్వ చేసి నిర్వహిస్తాయి.క్లౌడ్ స్టోరేజ్ అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు మీ పరికరంలో డేటా స్టోరేజ్ ఖాళీ చేయవలసిన అవసరం లేదు. మీరు మీ ఫైల్‌లను ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయవచ్చు. మీరు మీ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా మీ ల్యాప్‌టాప్ క్రాష్ అయినా, మీ డేటా ఇంటర్నెట్‌లో సురక్షితంగా ఉంటుంది.

# ట్రంప్ కు వ్యతిరేకంగా ఆగ్రహజ్వాలలు

## సంస్కరణల పేరుతో సంక్షోభంలోకి..

వాషింగ్టన్ అక్టోబరు 21, అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపటి పది నెలలు కావస్తోంది. ట్రంప్ 2.0 పాలనలో తీసుకుంటున్న నిర్ణయాలన్నీ వివాదాస్పదమవుతున్నాయి. అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. వాటిని సాకారం చేసేందుకు తన పరిధి మించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. దేశ రాజకీయ దిశను ఒక్కసారిగా మార్చుతున్నాయి. ప్రధానంగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల వరద, పరిపాలనా సంస్కరణల పేరిట జరుగుతున్న భారీ ఉద్యోగాల తొలగింపులు, వలస విధానాల్లో కఠిన మార్పులు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించాయి. ఈ నేపథ్యంలో ట్రంప్‌పై అమెరికాలోనే తిరుగుబాటు మొదలైంది. అక్టోబర్ 18న దేశవ్యాప్తంగా 'నో కింగ్స్' పేరుతో జరిగిన భారీ నిరసనలు, అమెరికా ప్రజాస్వామ్యంలో ప్రజల అసహనానికి ప్రతిబింబంగా నిలిచాయి. 50 రాష్ట్రాల్లో సుమారు 2,500 ప్రదేశాల్లో జరిగిన ఈ ఆందోళనల్లో విస్తార ప్రజాభాగస్వామ్యం కనిపించింది.ట్రంప్ నిర్వహిస్తున్న పరిపాలన పునర్వ్యవస్థీకరణలో సామాజిక, లైంగిక, వలస అంశాలు ప్రధానాస్థానంలో నిలిచాయి. ట్రాన్స్ జెండర్ రక్షణల సడలింపులు, పౌరసత్వ నియమాల కొత్త ముసాయిదాలు, వలసదారుల సోదాలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డోజ్' కమిటీ చర్యల ఫలితంగానే వేలాది ప్రభుత్వ ఉద్యోగులు తొలగించబడ్డారని మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి పరిణామాలు సామాజిక ఆందోళనలకు కారణమవగా, నిరసనకారులను అడ్డుకునేందుకు జాతీయ బలగాలను రాష్ట్రాల్లో మోహరించడం విమర్శలకు దారితీసింది. ఇది ట్రంప్ నియంత్రణశైలిని 'నిరంకుశ పాలన'గా పేర్కొనడానికి నిరసనకారులకు మరింత బలం ఇచ్చింది.జూన్ నెలలో వాషింగ్టన్‌లో జరిగిన సైనిక పరేడ్ నేపథ్యంతో ట్రంప్ విధానాలకు వ్యతిరేక నిరసనలు మరింత పెరిగాయి. లక్షలాది మంది రోడ్లపైకి వచ్చి 'ప్రజాస్వామ్యంలో రాజులు లేరు' అనే నినాదంతో గళమెత్తారు. సెనెట్ నేత చక్ షూమర్, కాంగ్రెస్ సభ్యుడు బెర్నీ సాండెర్స్‌లతోపాటు పలువురు రాజకీయనాయకులు, కార్యకర్తలు ఆందోళనల్లో పాల్గొన్నారు. ఈ ఉద్యమం కేవలం పార్టీ పరిమితికి మించి, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంగా మారింది.ఇదిలా ఉంటే మూడు వారాలుగా ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగుతోంది. అనేక శాఖలు మూతపడడం, లక్షలమంది ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బందులు పడటం దేశవ్యాప్తంగా అసహనాన్ని పెంచింది. పరిపాలన స్థబ్దతను ప్రజలు ట్రంప్ విధానాల నేరుగా ఫలితమని భావిస్తున్నారు. ఇదే అసంతృప్తి 'నో కింగ్స్' నిరసనలను మరింత వ్యాప్తి చేయడానికి దోహదమైంది.వైట్ హౌస్ ఎన్నడూ లేని విధంగా రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోంది. రిపబ్లికన్ మద్దతుదారులు నిరసనకారులను 'అమెరికా వ్యతిరేక వర్గాలు'గా అభివర్ణిస్తుండగా, అధ్యక్షుడు ట్రంప్ మాత్రం నేను రాజును కాదు, ఎన్నికైన నాయకుణ్ని మాత్రమే' అని వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్య నిరసనలను ఆపలేకపోయింది. పలురాష్ట్ర గవర్నర్లు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ జాతీయ బలగాలను సిద్ధంగా ఉంచారు. నిరసనకారుల పంచిన ఆన్‌లైన్ పత్రికలలో, అమెరికా రాజ్యాంగ విలువలను కాపాడటం తమ ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.ప్రస్తుతం అమెరికా 'ప్రజాస్వామ్యం వర్సెస్ వ్యక్తి ఆధిపత్యం' అనే చర్చలో చిక్కుకుపోయినదని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్ సంస్కరణలు ఎక్కువగా వ్యక్తిస్వేచ్ఛల ఖాతాలో భారం పెడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.'నో కింగ్స్' ఉద్యమం తాత్కాలిక నిరసనకాక, ప్రజా స్వరాన్ని మళ్లీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నంగా కనిపిస్తోంది.



# రేవంత్, కొండా మధ్య కాంప్రమైజ్...

హైదరాబాద్, అక్టోబరు 21, ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం నెలకొంది. ఇది చినికి చినికి గాలి వాన లాగా మారింది. ఆ తర్వాత కొండ సురేఖ ప్రైవేట్ ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అతడిని తొలగించింది. అంతేకాదు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదయింది.సిమెంట్ కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు అతడిని అదుపులో తీసుకోవడానికి వెళ్లిన పోలీసులను సురేఖ కుమార్తె సుస్మిత ప్రతిఘటించింది. దీంతో పోలీసులు వెనక్కి వెళ్ళక తప్పలేదు. ఇదంతా కూడా మీడియాలో ప్రముఖంగా రావడంతో అధికార పార్టీపై విమర్శలు వ్యక్తం అయ్యాయి.



దీనికి తోడు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ఓ వ్యక్తి తుపాకీ పట్టి బెదిరించాడని.. డబ్బుల వ్యవహారంలో పంచాయతీ వచ్చిందని సాక్షాత్తు మంత్రి కుమార్తె ఆరోపించడంతో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఇది ఒక ఆయుధం లాగా మారింది.మేడారం అభివృద్ధి పనుల విషయంలో ఓ మంత్రి అందులో వేలు పెట్టారని.. దేవదాయ శాఖ మంత్రి కి కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపించాయి. దీంతో అభివృద్ధి పనులపై జరుగుతున్న సమీక్షకు సురేఖ హాజరు కాలేదు. మంత్రివర్గ సమావేశానికి కూడా ఆమె దూరంగా ఉన్నారు. దీంతో ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారని ప్రచారం జరిగింది. దీనికి తోడు సురేఖ ఇంటి వద్ద పోలీసు భద్రతను తగ్గించడంతో పై ఆరోపణలకు మరిత బలం చేకూరింది. ఈ నేపథ్యంలోనే సుస్మిత, సురేఖతో భట్టి విక్రమార్క, మీనాక్షి నటరాజన్ చాలాసేపు మాట్లాడారు. ఆ తర్వాత ఒకరోజు గ్యాప్ తోనే కొండ మురళి, కొండ సురేఖ దంపతులు జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి ఇంటికి వచ్చారు. ఆ సమయంలో భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు అక్కడే ఉన్నారు.. సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపిన నేపథ్యంలో.. కొండ దంపతులు ముఖ్యమంత్రిని కలవడం చర్చనీయాశంగా మారింది. మరోవైపు కొండ మురళి కూడా ఆ మధ్య విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి పై ఒక్క విమర్శ కూడా చేయలేదు. పైగా తనకు ఎమ్మెల్సీ ఇస్తారని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని.. ముఖ్యమంత్రి మీద తనకు ప్రగాఢమైన నమ్మకం ఉందని మురళి పేర్కొన్నారు. ఈ పరిణామాలు మొత్తం ఇటీవల కాలంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి.జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు ఇదంతా చేరడంతో ఒక రకంగా అధికార పార్టీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నది. నష్ట నివారణ చర్యలలో భాగంగా పార్టీ నాయకత్వం రంగంలోకి దిగడంతో కొండా దంపతులు మెత్తబడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రితో సంధికి ఓకే చెప్పినట్టు సమాచారం. ఫలితంగా దీపావళి రోజు ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి మాట్లాడారని.. ఇక వివాదం ముగిసినట్టేనని తెలుస్తోంది.

# రూ.100 కోట్ల భూమి కబ్జా..

## సర్కార్ భూమిపై కన్నేసిన 'కన్నింగ్ బ్రదర్స్'

హైదరాబాద్, అక్టోబరు 21,హైదరాబాద్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులు సృష్టించారు. రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా.. టీడీఆర్ రూపంలో రూ.20 కోట్ల నష్టపరిహారం కూడా పొందారు. రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలోని ఖాజాగూడ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులను సృష్టించి.. ఏకంగా రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా నష్టపరిహారం కింద టీడీఆర్ (బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు) కూడా పొందిన భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ భూ ఆక్రమణ కుట్ర ఖాజాగూడలోని సర్వే నంబర్ 25, 27 లను కేంద్రంగా జరిగింది. సర్వే నం. 25లో సిరిగాని మల్లయ్యకు చెందిన 2.23 ఎకరాల (103 గుంటలు) పట్టా భూమిని 1990లో కర్ణకోట చంద్రమ్మ కొనుగోలు చేశారు. 2000 సంవత్సరంలో చంద్రమ్మ, ఆమె కుమారులు గోపాల్, శంకర్, అనంతరాజు ఆ స్థలాన్ని ఒక స్థిరాస్తి సంస్థకు విక్రయించారు.అయితే.. ఆ స్థలానికి పక్కనే ఉన్న సర్వే నం. 27లో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కర్ణకోట సోదరులు, తాము విక్రయించిన భూమి పరిమాణానికి సరిసమానంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తమ పేరుతో ఉన్నట్టుగా నకిలీ రికార్డులు సృష్టించారు. ఆ నకిలీ రికార్డులను ఉపయోగించి 2006లో ఆ స్థలాన్ని పీపీఆర్ యాదవ్, పీవీ రమణ యాదవ్, పీఎన్‌వీ వంశీధర్, ఎస్‌వీ సంజీవ రెడ్డిలకు విక్రయించారు. ఆ తర్వాత అందులోని కొంత భాగాన్ని (51 గుంటలు) వంశీధర్, సంజీవరెడ్డిల నుంచి తిరిగి ఆ ముగ్గురు సోదరులు కొనుగోలు చేశారు.ఆక్రమణదారుల దుశ్చర్య ఇక్కడితో ఆగలేదు. ఖాజాగూడ చెరువు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు అభివృద్ధి చేసిన 100 అడుగుల లింకు రోడ్డు ఈ ప్రభుత్వ భూమి మీదుగా వెళ్లింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా తీసుకుని కర్ణకోట సోదరులు తమ ఆధీనంలో ఉన్నట్లు సృష్టించిన ఈ ప్రభుత్వ భూమికి నష్టపరిహారం డిమాండ్ చేశారు. బల్దియా (జీహెచ్‌ఎంసీ) అధికారులు లింకు డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే వారికి అనుకూలంగా వ్యవహరించి 2,611 గజాల స్థలానికి దాదాపు రూ. 20 కోట్ల విలువైన టీడీఆర్‌ను మంజూరు చేశారు. రోడ్డు కోసం ఇచ్చిన భూమి మినహా, సర్వే నం. 27లో ఇంకా సుమారు 30 గుంటల ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఆక్రమణదారులు 2021లో ఈ భూమిని బ్లూ ఐరిష్ అనే సంస్థకు అప్పగించి అభివృద్ధి ఒప్పందం చేసుకున్నారు. తాజాగా ఈ నెల 1వ తేదీన కర్ణకోట సోదరులు, బ్లూ ఐరిష్ సంస్థ తిరిగి ఈ స్థలాన్ని బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించాయి.

# దీపావళి వెలుగుల వెనుక చీకట్లు

హైదరాబాద్, అక్టోబరు 21, దీపావళి పండుగ సందర్భంగా టపాసుల వల్ల జరిగిన ప్రమాదాలు హైదరాబాద్ నగరంలో విషాదాన్ని నింపాయి. పండుగ రోజున చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందంగా క్రాకర్స్ కాల్చినా.. వాటి నుంచి వెలువడిన నిప్పు రవ్వలు, పేలుడు శకలాలు తగిలి చాలా మంది కంటి చూపు ప్రమాదంలో పడింది. దీని కారణంగా నగరంలోని ప్రముఖ సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి బాధితులు భారీగా క్యూ కట్టారు.దీపావళి రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఒక్క సరోజినీ కంటి ఆసుపత్రిలోనే దాదాపు 47 మంది బాధితులు చికిత్స కోసం చేరారు. ఈ దురదృష్టకర ఘటనల్లో గాయపడిన వారిలో 18 మంది చిన్నారులు ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఆసుపత్రిలో చేరిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. వారికి చూపు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. నగరంలో పలుచోట్ల టపాసులు చేతిలోనే పేలడం, కళ్లలో ముక్కలు పడడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.ప్రస్తుత బాధితులకు తగిన చికిత్స అందిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్న నేపథ్యంలో అదనంగా ఎన్ని కేసులు వచ్చినా చికిత్స అందించడానికి పూర్తి సన్నాహాలు చేశామని డాక్టర్లు వెల్లడించారు. సరోజినీ ఆసుపత్రి కాకుండా.. గాయపడిన మరికొందరు బాధితులు చికిత్స కోసం నగరంలోని పలు ప్రైవేటు కంటి ఆసుపత్రులను కూడా ఆశ్రయిస్తున్నారు.

టపాసుల కారణంగా జరిగే గాయాల్లో కంటి చూపు కోల్పోవడం అత్యంత ప్రమాదకరమైన అంశం కాబట్టి ప్రజలు బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా, రక్షణ కళ్ళద్దాలు ధరించడం, టపాసులు కాల్చేటప్పుడు పిల్లలను పెద్దల పర్యవేక్షణలో మాత్రమే ఉంచడం వంటి నివారణ చర్యలు పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. క్రాకర్స్ పేల్చే సమయంలో నీటికి కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాసం ఉంటుందని చెబుతున్నారు. అజాగ్రత్త కారణంగా ఆనందాన్ని పంచుకోవాల్సిన పండుగ రోజున ఇటువంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.

# ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రభుత్వ బడి

హైదరాబాద్, అక్టోబరు 21, తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల రాష్ట్రంలోనే తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటోంది. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలతో ఈ పాఠశాల అంతర్జాతీయ స్థాయిని తలపిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఇక్కడ చేరడం విశేషం.తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల నిలుస్తోంది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ ' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాల నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో పూర్తిస్థాయి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తూ ఇంటర్నేషనల్ స్కూల్‌ను తలపిస్తోంది.ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను టీపీఎస్‌లుగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల, మంచాల పాఠశాలలను. నాగర్‌కర్నూల్ జిల్లాలో వంగూరు, పోల్కమ్‌పల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు. ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమోక్రటిక్ ఫోరమ్ (ఎస్‌డీఎఫ్) నుంచి దాదాపు రూ.3 కోట్లు విరాళంగా అందగా.. ఆ నిధులతో దాదాపు ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి.తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు సెమీ రెసిడెన్షియల్ తరహాలో పనిచేస్తాయి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. నర్సరీలో చేరిన విద్యార్థులు పదో తరగతి లేదా ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఇతర గ్రామాల విద్యార్థుల కోసం బస్సులు, నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇస్తారు.

## పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

విజయవాడ, అక్టోబరు 21, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు.మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

## యాక్టివ్ అయిన కేడర్

విజయవాడ, అక్టోబరు 21, వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లూ బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు.అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు. మొత్తం మీద రానున్న రోజుల్లో వైసీపీ నేతలు ఇక జనం బాట పట్టే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఎమ్మెల్యేను బెదిరించి కోటి రూపాయలు

గుంటూరు, అక్టోబరు 21, దేశవ్యాప్తంగా రోజురోజుకూ డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోతున్నాయి. సామాన్యులనే కాదు.. ప్రజాప్రతినిధులను కూడా కేటుగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా.. ఏపీలోని ఓ ఎమ్మెల్యేను బెదిరించి అతని నుంచి కేటుగాళ్లు కోటి రూపాయలు కొట్టేశారు. అసలు విషయం తెలుసుకున్న సదరు ఎమ్మెల్యే.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకిదిగి విచారణ చేస్తున్నారు.ఏపీకి చెందిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని నివాసంలో ఉండగా.. ఈ నెల 10వ తేదీన ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారి గౌరవ్ శుక్లాగా పరిచయం చేసుకున్నాడు. ఎమ్మెల్యే బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివరాలపై ప్రశ్నించాడు. ఆ తరువాత కొద్దిసేపటికి మరో నెంబర్ నుంచి వీడియో కాల్ వచ్చింది. యూనిఫాంలో ఉన్న ఆ వ్యక్తి ముంబై సైబర్ క్రైమ్ బ్రాంచ్ అధికారి విక్రమ్‌గా పరిచయం చేసుకున్నాడు.ఉగ్రవాదుల బ్యాంకు లావాదేవీల కేసులో మీకు ప్రమేయం ఉంది.. మనీ లాండరింగ్ జరిగిందని పేర్కొంటూ.. ఒక ఉగ్రవాది ఖాతా నుంచి రూ.3కోట్లు మీ బ్యాంక్ ఖాతాకు బదిలీ అయ్యాయంటూ నకిలీ పత్రాలు, అరెస్టు వారెంట్లు చూపించి బెదిరించాడు. అంతేకాదు.. మీ బ్యాంక్ అకౌంట్లు పరిశీలించాలి.. అందుకు సహకరించాలి.. ఏ క్షణమైనా అరెస్టు చేస్తామంటూ భయపెట్టాడు. ఈ క్రమంలో పలు దఫాలుగా ఎమ్మెల్యే నుంచి రూ.1.07కోట్లు తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు.మళ్లీ కొద్దిగంటల తరువాత మరో రూ.60లక్షలు ఇవ్వాలి అంటూ డిమాండ్ చేశాడు. దీంతో మోసపోయినట్లుగా గుర్తించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్.. వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో జరిగిన విషయాన్ని వివరించి ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు విచారణ చేస్తున్నారు.

## పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్

కాకినాడ, అక్టోబరు 21, పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్ధానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూపించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూఢీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న పోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి. వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్ధం క్లియర్‌కట్‌గా అర్ధం అవుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించారు. అలాగే కాకినాడ లో కూడా సుమారు 700 కిట్లు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.. దీంతో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను చాలా సులభంగా గుర్తించి కట్టడి చేయడానికి వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. పీడీఎస్ బియ్యంలో పోషక విలువలు పెంచేవిధంగా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం కలపడం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రక్తహీనత, పోషకాహార లోపం సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించింది. వీటివల్ల ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 లాంటిముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.. ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతీ క్వింటాల్ సాధారణ బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ కలుపుతున్నారు. 100 కిలోల బియ్యంలో అంటే ఒక శాతం వంతు ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటుంది.. ఇప్పుడు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో పట్టించేందుకు ఈ ఫోర్టిఫైడ్ రైస్ ఉపయోగ పడుతున్నాయి..

## యానాం బీచ్ లో సంక్రాంతి సంబురాలు

కాకినాడ, అక్టోబరు 21, సువిశాల సాగరతీరం.. తెలుపు వర్ణంలో ఆకట్టుకునే తీరంలోని ఇసుక తిన్నెలు.. కాసేపు తీరంలో గడిపితే మనసుకు, తనవుకు తాకుతూ అవధులు లేని ఉత్సాహాన్ని ఇచ్చే పిల్లతిమ్మెరలు.. అల్లంత దూరంలోనే పచ్చని తివాచీ నిలబెట్టిన చందంగా కనిపించే సరుగుడు తోటలు.. బీచ్ కు వెళ్లే ముందే రా రమ్మని ఆహ్వానం పలికే ఉప్పుటేరుల్లో బోట్ షికార్లు.. ఇక నోరూరించే ఘుమఘుమల వసందైన గోదావరి వంటకాలు.. ఇక సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు.. జాతీయ స్థాయిలో క్రీడా పోటీలు.. రాత్రి అయితే చాలు వినోద కార్యక్రమాలు.. ఇలా ఒక్కటేమిటి.. అన్ని హంగులతోనూ ఈ సారి సంక్రాంతి పండుగను అదిరిపోయే స్థాయిలో ప్లాన్‌చేస్తున్నారు. ఎక్కడ అనుకుంటున్నారా.. అదేనండీ ఆంధ్రా గోవా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఉప్పలగుప్తం మండలం సూరసాన యానాం బీచ్‌లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా సంక్రాంతి పండుగ సంబరం బీచ్ ఫెస్టివల్‌గా ప్లాన్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. అయినా ముందస్తుగానే అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సారథ్యంలో పక్కాగా మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు విడుదల చేయడంతోపాటు చమురు, సహజ వాయు సంస్థల సీఎస్సార్ నిధుల ద్వారా పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా యానాం బీచ్ లో అధికారులు పర్యటించి ప్రణాళిక సిద్ధం చేశారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఇక్కడికి స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో తరలివచ్చే అవకాశాలు ఉండడం వల్ల రోడ్లు అభివృద్ధి, పర్యాటకులు ఉండేందుకు రిసార్ట్లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, భద్రత, రవాణా సదుపాయం ఇలా అనేక అంశాలపై పరిశీలించి ముందస్తు ఏర్పాట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యానాం బీచ్ వరకు నేరుగా భారీ వాహనాలు సైతం వెళ్లేలా పక్కా సీసీ రోడ్లు నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యాయి. బీచ్ ఫెస్టివల్‌కు వచ్చే క్రౌడ్ ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టకుని ఇన్ రోడ్.. ఔట్ రోడ్డు లెక్కన రెండు విశాలమైన సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా ఈ ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటలకులకు హాస్పిటాలిటీ సదుపాయం, ఇతర సదుపాయాలతోపాటు మూడు నెలల వ్యవధిలో నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు..గతేడాది జాతీయ స్థాయి మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ ఏడాది కూడా అంతకంటే భారీ స్థాయిలో సంక్రాంతి పండుగకు ముందే నిర్వహించాలని ఆలోచనలో ఉన్నామంటున్నారు. దీనికి తోడు పగటి పూట బోట్ షికార్, బీచ్ సాండ్ వెహికల్స్, స్కై డ్రైవింగ్, బెలూన్ డ్రైవింగ్ ఇలా పలు అడ్వెంచర్ ఈవెంట్స్ నిర్వహించేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి 3 రోజులు కూడా యానాం బీచ్‌లోనే భారీ ఎత్తులో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. దీనికోసం ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు దిశగా కృషిచేస్తున్నామన్నారు. భారీ భోగి మంటల నుంచి రంగవల్లుల అలంకరణ తదితర సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా పండుగ నిర్వహిస్తామని, ఈ ఏడాది బీచ్ ఫెస్టివల్ తరలి వచ్చేందుకు వసతి, సదుపాయాల కల్పనకు ముందస్తుగానే ఆంధ్రాగోవా బీచ్ ఫెస్టివల్ అనే వెబ్ సైట్ ద్వారా స్లాట్లు తెరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నుంచి ఎస్.యానాం బీచ్‌కు చేరుకోవాలంటే 34 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అమలాపురం నుంచి బీచ్ వరకు పక్కా రోడ్లు సదుపాయాలున్నాయి. బస్సు సదుపాయం కూడా ఉంది. ఇక రాజమండ్రి నుంచి వచ్చేవారు రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి అమలాపురం వచ్చి అమలాపురం నుంచి ఎస్.యానాం చేరుకోవచ్చు. కాకినాడ నుంచి అమలాపురం వచ్చి అక్కడి నుంచి ఎస్.యానాం బీచ్‌కు సునాయాసంగా చేరుకోవచ్చు.

## రెండు లక్షల మందికి ఉద్యోగాలు

విశాఖపట్టణం, అక్టోబరు 21, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కూడా జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఒక గిగావాట్ డేటా సెంటర్‌ను విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఐదేళ్లలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. అయితే గూగుల్ కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రాంతాలను ఎంపిక చేసింది. ముడసర్లోవ, తర్లువాడ, రాంభిల్లి మండలంలోని భూములను గూగుల్ కోసం కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ ప్రతినిధులు ఆ ఆయా ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.విశాఖపట్నంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఐదేళ్లలో సుమారుగా లక్షా 33 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఢిల్లీలో ఇటీవల ఏపీ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు గూగుల్ సంస్థ విశాఖలో వేయి మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం విశాఖలో స్థల పరిశీలన జరుగుతోంది. గూగుల్ సంస్థ ప్రతినిధులు విశాఖలో పర్యటిస్తున్నారు. అనువైన ప్రాంతం కోసం అన్వేషిస్తున్నారు. గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం తర్లువాడ, ముడసర్లోవ ప్రాంతాలతో పాటుగా అనకాపల్లిలో జిల్లాలోని రాంబిల్లి మండలంలోని భూములను కూడా కేటాయించనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ కన్సల్టెంట్లు.. ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. గూగుల్‌కు కేటాయించిన భూములలో సర్వే చేపట్టి అనంతరం హద్దులను నిర్దేశించనున్నారు.గూగుల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములలో తొలుత తర్లువాడ వద్ద పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ముడసర్లోవ వద్ద గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం కేటాయించే భూములు.. సింహాచలం ఆలయానికి చెందినవి. దీంతో దేవస్థానంతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే రాంబిల్లిలోని భూములు నౌకాదళం కేంద్రానికి సమీపంలో ఉన్నాయి. దీంతో నౌకాదళం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న మీదట.. తర్లువాడ వద్ద భూములు సిద్ధంగా ఉండటంతో అక్కడే తొలుత పనులు ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీస్ భద్రతను కూడా పెంచారు. త్వరలోనే సర్వే చేపట్టనున్నారు. ఆ తర్వాత ఫెన్సింగ్ నాటే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న గూగుల్ సంస్థ.. ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. గూగుల్ పెట్టుబడుల ద్వారా విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని ప్రభుత్వం చెప్తోంది. మరోవైపు అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావటం విశేషం. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ఏపీ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి 2028-32 మధ్య కాలంలో ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని అంచనా.అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,88,220 ఉద్యోగాలు వస్తాయని చెప్తున్నారు. మరోవైపు డేటా సెంటర్ వలన ఎక్కువగా ఉద్యోగాలు రావని వైసీపీతో పాటు మరికొందరి వాదన. కేవలం డేటా స్టోరేజీ కోసం మాత్రమే ఉపయోగిస్తారని.. దీనితో లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావటం కష్టమంటున్నారు. అయితే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ పెట్టుబడులతో మరిన్ని కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంటుందని.. ప్రభుత్వం చెప్తోంది.

## ఏలూరు లో పోలీసు అమరవీరుల స్మృతి దినం-2025

ఏలూరు,ఏలూరు పోలీసు ప్రధాన కార్యలయం దగ్గర లోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం జరిగిన పోలీసు అమరవీరుల స్మృతి దినం-2025 కార్యక్రమానికి ఏలూరు రేంజ్ ఏలూరు ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి హజరయ్యారు. అతిధులకు పోలీసు సిబ్బంది గౌరవ వందనము సమర్పించారు. పోలీసు సిబ్బంది కవాతు కు కామెండర్ గా ఏ ఆర్ ఆర్ ఐ, సతీష్ నిర్వహించి అమర వీరులు కు స్మృతి పేరేడు ను నిర్వహించినారు.ముఖ్య అతిథి, అతిథి, పోలీసు అధికారులు అమర వీరులు స్తూపం వద్ద స్వేచ్ఛా స్వర్గాన్ని సమాజానికి అందించేది పోలీసులే. అంతటి నిస్వార్థమైన, అంకితభావంతో కూడిన సేవలందిస్తూ ప్రాణాలర్పించిన త్యాగధనులందరికీ నివాళులర్పించారు.పోలీసులు తమ విధుల లో భాగంగా ప్రజా సేవలో ధైర్య సహసాలతో అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాసిన పోలీస్ వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్లు మృతి

విశాఖ దీపావళి పండుగ రోజు గాజువాక లో విషాదం నెలకొంది. న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్లు మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు 12 మంది బ్యాచ్ గా బీచ్ కి వెళ్లారు. ట్రిపుల్ రైడింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ డివైడర్ ఢీ కొట్టడంతో అజయ్, మనోజ్ మైనర్లు మృతి చెందారు. మరో మైనర్ మధు కి చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరంతా కూర్మానపాలెం నుండి ఆర్కే బీచ్ కు వెళ్తుండగా పాత గాజువాక వద్ద డివైడర్ ను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది.

# స్టేట్స్ లో ట్వీట్స్ వార్...

విశాఖపట్టణం, అక్టోబరు 21, స్టేట్స్ అండ్ ట్వీట్స్ వార్ నడుస్తూనే ఉంది. ఏపీ, కర్ణాటక మినిస్టర్స్ మధ్య ఇన్వెస్ట్‌మెంట్స్‌పే డైలాగ్ వార్ కొనసాగుతోంది. బెంగళూరులో రోడ్లు బాలేవు..సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీల సీఈవోలు పెట్టిన పోస్టులతో వివాదం మొదలై..లోకేశ్ రెస్పాండ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ చేసిన ట్వీట్‌కు లోకేశ్ అదే స్థాయిలో రియాక్ట్ కావడం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక మంత్రులు?ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. బెంగళూరులో పరిశ్రమలను రన్ చేయలేకపోతున్నామని..అక్కడి నుంచి వెళ్లిపోతామంటూ పలువురు ఇండస్ట్రియలిస్టులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఆ మధ్య చర్చకు దారితీసింది. ఇదే అదునుగా..ఏపీకి వచ్చేయండి..మీకు రెడ్ కార్పెట్ వెల్‌కమ్ అంటూ లోకేశ్ చేసిన ట్వీట్స్ ఆసక్తికరంగా మారాయి. బెంగళూరులో రోడ్లు, ఇతర సౌకర్యాలు, వసతులపై ఏరో స్పేస్ పార్క్, బ్లాక్ బక్ అనే పరిశ్రమ అసంతృప్తిపై గతంలోనే లోకేశ్ రియాక్ట్ అయ్యారు.ఏరో స్పేస్ పార్క్‌ను అనంతపురంకు..బ్లాక్ బక్ పరిశ్రమలను విశాఖపట్నానికి తరలించాలని కోరారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో కాక రేగింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే పరిశ్రమలు ఏపీకి తరలిపోతున్నాయని అక్కడి విపక్షాలు సిద్దరామయ్య సర్కార్‌పై అటాక్ స్టార్ట్ చేయడంతో..15 రోజుల క్రితం పెద్ద రచ్చే అయింది. అప్పటినుంచే ఏపీ, కర్ణాటక మంత్రుల మధ్య ట్వీట్ వార్ మొదలై..ఈ మధ్య కాస్త చల్లబడిందిఇప్పుడు గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా రాయితీలు ఇచ్చి గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తెచ్చుకుందన్నారాయన. అన్ని రాయితీలు ఇస్తే ఏ రాష్ట్రం అయినా పెట్టుబడులు తెచ్చుకోవచ్చన్నారు. అంతేకాదు ఏపీ అప్పులు ఇప్పుడు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పెరిగాయని, కేవలం ఒక సంవత్సరంలోనే రూ.లక్షా 61 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకున్నారని కూడా ప్రియాంక్ ఖర్గే ట్వీట్ చేశారు.ఆంధ్రా ఫుడ్ స్పైసీగా ఉంటుందని..ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కాస్తంత ఘాటు ఉన్నా.. దాన్ని ఆస్వాదిస్తారు. కానీ పోషకాహార నిపుణులు ఆహారంలో సమతుల్యత ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. అలాగే ఆర్థికవేత్తలు కూడా బ్యాలెన్స్‌డ్ బడ్జెట్‌ను మెయింటేన్ చేయాలని చెబుతున్నారంటూ ప్రియాంక్ ఖర్గే తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్..ప్రియాంక్ ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడంపై పొరుగు రాష్ట్రాల్లో అలజడి మొదలైందన్నారు. ఆంధ్రా ఆహారం కారంగా ఉంటుందని అంటున్నారని, తమ పెట్టుబడులు కూడా అలాగే అనిపిస్తున్నాయని చురకలు అంటించారు

# పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?



ఒక ప్రాకృతిక ఆహారం, దీని వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తేలికైన ఆహారంగా గుర్తించబడుతూ, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచడం, శరీరానికి తేమను అందించడం వంటి గుణాలను కలిగి ఉంటుంది. అయితే, కొందరు పొట్లకాయ తిన్న తర్వాత కొన్ని ఆహారాలను తినటం వల్ల అసౌకర్యాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు పాల ఉత్పత్తులు పొట్లకాయను తిన్న వెంటనే పాలు లేదా పాలతో తయారైన పదార్థాలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. పొట్లకాయలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల పాలతో కలిసినప్పుడు అసౌకర్యం కలుగుతుంది. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" సిట్రస్ ఫ్రూట్స్ నిమ్మకాయ, సీతాఫలం, మామిడిపండు వంటి పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తీసుకోవడం మంచిది కాదు. ఈ ఆహారాలు పొట్లకాయ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించి, అమ్లత్వాన్ని పెంచుతాయి. మాంసం – పెరుగు జీర్ణ సమస్యలతో బాధపడే వారికి పొట్లకాయ తిన్న వెంటనే మాంసం, పెరుగు తినడం ప్రమాదకరమని చెబుతారు. వీటిలో రుచికి ఉపయోగించే మసాలాలు పొట్లకాయలోని తేలికతను తగ్గిస్తాయి. పొట్లకాయ తిన్న తర్వాత మజ్జిగ లేదా అత్యంత పులుపు కలిగిన పదార్థాలు తినడం వల్ల గ్యాస్ సమస్యలు రావచ్చు. దీనివల్ల జీర్ణ వ్యవస్థకు ఇబ్బంది కలుగుతుంది. "హబీణజీతీ జూజీబితివనిబిబ: షుగర్ పేషెంట్స్‌కు ఈ ఫ్రూట్స్ యమ డేంజర్.. తినేముందు ఒక్కసారి ఆలోచించండి.." దుర్భాషలాడారంటూ కొడాలి నానిపై మహిళ ఫిర్యాదు ।బీ జీర్ణ సమస్యలు పొట్లకాయ తిన్న వెంటనే పైపైన గానీ, లోపల గానీ సమతుల్య ఆహారం తీసుకోకపోతే గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ఆహారాలను పొట్లకాయతో కలిపి తింటే శరీరంలో రసాయన ప్రక్రియలు సమతుల్యత కోల్పోయి జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పొట్లకాయ తక్కువ ఉష్ణోగ్రత కలిగిన ఆహారం కాబట్టి, దీని తర్వాత అధిక ఉష్ణోగ్రత కలిగిన ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేయదు. సురక్షితమైన ఆహార సూచనలు పొట్లకాయ తిన్న తర్వాత కొద్దిగా తేలికైన ఆహారం తీసుకోవాలి. పప్పు సారాలు, తక్కువ మసాలా ఉన్న కూరలు తీసుకోవడం ఉత్తమం, పొట్లకాయ తిన్న తర్వాత తక్కువగా నీరు తాగడం మంచిది. కానీ అధిక తేలికపాటి పిండిపదార్థాలు రోటీలు, ఉప్మా వంటి తేలికపాటి ఆహారాలు తినడం వల్ల శరీరానికి మంచి పోషణ దొరుకుతుంది. పొట్లకాయ తిన్న తర్వాత ఏ ఆహారాన్ని తినాలో, ఏది మానుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో జీర్ణ ప్రక్రియల సమతుల్యతను ఉంచడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. పై సూచనలు పాటించడం ద్వారా పొట్లకాయ తినడం వల్ల కలిగే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు

# బియ్యం కడిగిన నీళ్ళు పారబోస్తున్నారా? ఇవి తెలుసుకోండి!

చాలామంది బియ్యం కడిగిన నీళ్లను పారబోస్తూ ఉంటారు. అయితే బియ్యం కడిగిన నీళ్లు పారబోయడం కంటే ఆ నీటిని ఉపయోగించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లల్లో బోలెడన్ని పోషకాలు ఉంటాయని ముఖ్యంగా బీ విటమిన్, ఈ విటమిన్, ఫాస్ఫరస్, పొటాషియంతో పాటు కొద్దిపాటి గంజి కూడా ఉంటుందని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో బోలెడు ప్రయోజనాలు బియ్యం కడిగిన నీళ్లను ఉపయోగించడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, ఇది మన జుట్టుకు కూడా మంచి ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. మన ప్రధాన ఆహారమైన అన్నం వండేందుకు బియ్యాన్ని కడిగినప్పుడు ఆ కడిగిన నీటిని సహజంగా మనం పారబోస్తాము .అయితే అలా పారబోయకుండా ఆ నీటిని మళ్లీ మనం ఉపయోగించుకోవడం వల్ల లాభాలు చేకూరుతాయి. "నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి" జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ముఖ్యంగా మన జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి.బియ్యం కడిగిన నీళ్లల్లో ఉండే అమైనో ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు మన జుట్టు సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తాయి. శుభ్రంగా తల స్నానం చేసిన తర్వాత జుట్టు పైన బియ్యం కడిగిన నీళ్లను పోసి మసాజ్ చేసుకుంటే అందులో ఉండే పోషకాలు మన జుట్టు కుదుళ్ళకు అందుతాయి. దీనివల్ల జుట్టు ఊడిపోవడం, చిట్లిపోవడం, సున్నితంగా మారడం వంటి సమస్యలు తగ్గుతాయి. చర్మ ఆరోగ్యం కోసం బియ్యం కడిగిన నీళ్లు అంతేకాదు మన జుట్టు కూడా నిగారింపును సొంతం చేసుకుంటుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఇనోసిటాల్, ఫిట్కి ఆసిడ్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మన చర్మాన్ని మృదువుగా మెరిసేలా చేస్తాయి. ముఖ్యంగా చర్మం రక్షించి తేమను ఇచ్చి చర్మం వాపును తగ్గిస్తాయి చర్మానికి



బియ్యం కడిగిన నీళ్లు ఎంతో మంచిది. ఇక బియ్యం కడిగిన నీళ్లను మరిగించి వాటిని తాగితే అవి మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మలబద్ధకాన్ని అజీర్తిని నివారిస్తాయి. బియ్యం కడిగిన నీళ్లతో ఆరోగ్య ప్రయోజనాలిలా బియ్యం కడిగిన నీళ్లలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. ఈ నీటిని మరిగించి తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి కూడా ఇది దోహదం చేస్తుంది. బియ్యం కడిగిన నీళ్లు గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయి. మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. ఇంతకుముందు అన్నాన్ని వండేటప్పుడు గంజిని వార్చి ఆ గంజిని తాగే వాళ్ళు. గంజిని తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన శక్తి రావడమే కాక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగేవి.

# అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!

ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య హైబీపీ. ప్రపంచంలో సగానికి పైగా జనం హైబీపీతో బాధపడుతున్నారు. మన జీవనశైలి విధానం, విపరీతమైన పని ఒత్తిడి, మన ఆహారపు అలవాట్లు వెరసి చాలామంది హై బీపీ బారిన పడుతున్నారు. హై బీపీ కారణంగా గుండె జబ్బులు, మూత్రపిండాలు దెబ్బ తినడం, పక్షవాతం వంటి అనేక సమస్యలతో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. హై బీపీ ఉన్నవారు జాగ్రత్త ఇక హై బీపీ ని తగ్గించుకొని నార్మల్ గా జీవించాలంటే డాక్టర్లు సూచించిన మందులు వాడడంతో పాటు మన జీవనశైలిని కచ్చితంగా మార్చుకోవాలి. హైబీపీ ని కంట్రోల్ చేసుకోవడానికి మన ఆహారపు అలవాట్ల విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలి. మరి హై బీపీ ఉన్నవారు ఆహారం విషయంలో మార్చుకోవాల్సిందేమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" హై బీపీ తగ్గించే ఆహారాలు హై బీపీ తో బాధపడేవారు ఉప్పు, కారాన్ని చాలా తక్కువ తినాలి. మసాలా ఫుడ్ కూడా ఎక్కువ తినకూడదు. హై బీపీ ఉన్నవారు బీపీ కంట్రోల్ లో ఉంచుకోవాలంటే ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలి. బీపీని కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడే కొన్ని ఆహారాలను తినడం ఎంతో మంచిది. పొటాషియం ఎక్కువగా ఉన్న ఆహారాలతో బీపీ కంట్రోల్ ఇక అటువంటి ఆహారాలలో పండ్లు కీలక భూమిక పోషిస్తాయి. అరటి పండ్లు కివి పండ్లు బ్లూబెర్రీ, బత్తాయిలు, కమలాలు, నారింజ పండ్లు, అవకాడో, బీట్రూట్, పాలకూర, వైట్ బీన్స్, వెల్లుల్లి, సాల్మన్ చేప, ఓట్స్ ఇలా అనేక ఆహారాలు మన హైబీపీని నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పొటాషియం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకుంటే మన బీపీ కంట్రోల్ లోకి వస్తుంది.




# వేగంగా తింటున్నారా..? జరిగేది ఇదే..!



వేగంగా ఆహారం తినడం అనేది చాలామందిలో కనిపించే అలవాటు. అయితే ఈ అలవాటు శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తుంది. వేగంగా తినడం వల్ల కలిగే కొన్ని ప్రధాన సమస్యలు.వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. ఇది మన శరీరాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుంది. వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు: వేగంగా తిన్నప్పుడు మనం ఎక్కువగా గాలిని మింగుతాము. ఇది అజీర్తి, గ్యాస్, అధిక ఆమ్లత్వం వంటి సమస్యలకు దారితీస్తుంది. వేగంగా తినడం వల్ల మనం ఎప్పుడు పూర్తిగా తిన్నామో గ్రహించలేము. దీని వల్ల మనం అవసరమైన దానికంటే ఎక్కువగా తింటాము, ఫలితంగా బరువు పెరుగుతాము. వేగంగా తినడం వల్ల మన గుండె రేటు పెరుగుతుంది. " అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!" ఇది గుండె జబ్బులకు దారితీసే అవకాశం ఉంది. వేగంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం గొంతులో ఇరుక్కోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం సరిగ్గా నమిలకుండా ఉంటుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా లభించవు. వేగంగా తినడం వల్ల కలిగే ఇతర నష్టాలు: మానసిక ఒత్తిడి నిద్రలేమి చర్మ సమస్యలు జుట్టు రాలడం వేగంగా తినకుండా ఉండడానికి చిట్కాలు: ప్రతి నోటికొక ముద్ద మాత్రమే తీసుకోండి.ఆహారాన్ని బాగా నమిలి తినండి.ఆహారం తింటున్నప్పుడు చుట్టూ ఉన్న వారితో మాట్లాడకుండా ఉండండి. ఆహారం తినేటప్పుడు మీరు తినే ప్రతి ముద్దను ఆస్వాదించండి.ఆహారం తినే ముందు మరియు తరువాత నీరు తాగండి.చిన్న చిన్న భోజనాలు చేయండి. "ఊఎటవతీజీఎజీట: ఆ హోటళ్లు, రెస్టారెంట్లలో తింటే.. డైరెక్ట్ గా అక్కడికే..!" ముగింపు: వేగంగా తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే నెమ్మదిగా మరియు ఆనందంగా ఆహారం తినడం అలవాటు చేసుకోవాలి. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

# గుడ్డు మరియు చికెన్‌లో ఏది బెస్ట్.. పోషకాలు, ఆరోగ్య బెనిఫిట్స్ తెలుసుకోండి


పిల్లల నుంచి పెద్దల వరకు రోజువారీ ఆహారంలో కోడిగుడ్లు, చికెన్ ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఆరోగ్యం కోసం రోజుకో గుడ్డు తీసుకుంటూ, ఆదివారం వస్తే చికెన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకునేవారు కోకొల్లలు. ఈ రెండూ కోడికి సంబంధించినవే కాగా ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. మరి వీటిలో ఏది తినడం మంచిదో తెలుసుకుందాం. చికెన్ మరియు గుడ్లలో విటమిన్లు మరియు మినరల్స్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రెండింటినీ తగినంత పరిమాణంలో తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణను ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంతో పాటు వెయిట్ నిర్వహణలో సహాయపడతాయి. హృదయారోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. "రాగి సంగటిని నాటు కోడితో కలిపి తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి''



పోషకాహార నిపుణుల ప్రకారం ఈ రెండింటినీ పోల్చి చూస్తే.. 100 గ్రాముల చికెన్‌లో 30 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. అదే ఉడికించిన గుడ్లలో అయితే 12.6 గ్రాములు మాత్రమే ఉంటుంది. చికెన్ మరియు గుడ్డు రెండూ కూడా పూర్తిస్థాయి ప్రొటీన్లు కలిగిన ఆహారపదార్థాలుగా ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ గుడ్డుతో పోలిస్తే చికెన్ లో వీటి పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిలో శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి ప్రోటీన్ సంశ్లేషణలో సహాయపడతాయి. చికెన్ మరియు గుడ్లు రెండూ కూడా మొక్కల ప్రోటీన్‌ల కంటే మెరుగ్గా జీర్ణమవుతాయి. ప్రతిరోజూ తప్పనిసరిగా తినాల్సిన పోషకాలుగా వీటిని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇవి కండరాలను నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, హార్మోన్లు మరియు న్యూరోట్రాన్స్‌మిటర్‌లను సృష్టించడంలో సహాయపడతాయి. గుడ్డు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉన్నప్పటికీ చికెన్ జీర్ణం అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గుడ్లు 97 శాతం, చికెన్ 94 శాతం చొప్పున డైజెస్ట్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనర్థం చికెన్ కంటే గుడ్లు అమినో యాసిడ్‌లను ఎక్కువగా ఉపయోగించగలవు. చికెన్ తీసుకోవడం ద్వారా ః విటమిన్లు మరియు ఐరన్ వంటి పోషకాలు శరీరానికి సమృద్ధిగా అందుతాయి. ఇక గుడ్లు కేవలం ప్రోటీన్స్ మాత్రమే కాకుండా ః12 మరియు కోలిన్ వంటి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలకు నిలయం. రెండూ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు గుడ్లు దురం పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఎలుకల బెడదను తగ్గించే మొక్కలు.. ఇవి ఇంట్లో పెంచుకుంటే?

ఎలుకలు మన నివాసాలలో , పంటలలో కీటకాలు, వ్యాధులను వ్యాప్తిచేస్తాయి. దీని వల్ల మన ఆరోగ్యాన్ని, ఆస్తికి హాని కలిగిస్తాయి. ఎలుకలను నివారించడానికి మార్కెట్లో సులభంగా దొరికే రసాయనాలను ఉపయోగించడం సాధారణమైనదే. కానీ అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ హానికరం. అందుకే సహజ పద్ధతులు, ముఖ్యంగా కొన్ని వాసనలతో ఎలుకలను ఆకర్షించకుండా, తరిమి కొట్టే మొక్కలను ఉపయోగించడం ఉత్తమమైన పద్ధతి. 1. పుదీనాపుదీనా వాసన ఎలుకలకు అసహ్యంగా ఉంటుంది. పుదీనాలో ఉండే వాసన ఎలుకలను తట్టుకోలేరు. ఈ మొక్కలను ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచడం లేదా పుదీనా ఆకులను ఎక్కడ ఎలుకలు ఎక్కువగా కనిపిస్తాయో ఆ ప్రదేశంలో ఉంచడం ద్వారా ఎలుకలను తరిమి పెట్టవచ్చు. అలాగే, పుదీనా నూనెను కూడా నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా వాసనను కొనసాగించవచ్చు."పేరు గొప్ప ఊరు దిబ్బ..2. లావెండర్‌లావెండర్‌కున్న సువాసన ఎలుకలకు అస్సలు నచ్చదు. ఇంట్లో లావెండర్ మొక్కలను పెంచితే ఎలుకల సమస్య నుంచి బయటపడవచ్చు. రోజ్‌మేరీ వాసన ఎలుకలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఇంట్లో రోజ్‌మేరీని నాటితే ఎలుకలు ఉండవు. నిమ్మగడ్డి వాసన తాజాగా ఉంటుంది. ఈ వాసన అంటే ఎలుకలకు అస్సలు నచ్చదు. నిమ్మగడ్డి మొక్కలను ఇంట్లో ఉంచితే ఎలుకల బెడద తప్పుతుంది. 3. కృష్ణతులసికృష్ణతులసి, మన సంస్కృతిలో పవిత్రమైన మొక్కగా ప్రాముఖ్యత పొందినది. ఇది శక్తివంతమైన వాసన కలిగినందువల్ల ఎలుకలకు నచ్చదు. ఇంటి ముందర లేదా తోటలో కృష్ణతులసి మొక్కలను పెంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. ఈ మొక్కల నుంచి వచ్చే సహజ వాసన ఎలుకలను తరిమే శక్తిని కలిగి ఉంటుంది. 4. నీలగిరినీలగిరి మొక్క వాసన కూడా ఎలుకలకు ఇష్టపడే వాసనం కాదు. నీలగిరి నూనెను నీటిలో కలిపి ఎలుకలు ఉండే ప్రాంతంలో పిచికారీ చేయడం, లేదా నీలగిరి ఆకులను ఉంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. దీనిలో ఉండే వాసన అనేక జంతువులను దూరంగా ఉంచుతుంది.




# వారసుడితో తొలి దివాళీ సెలబ్రేషన్స్ జరుపుకున్న మెగా ఫ్యామిలీ!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బడా ఫ్యామిలీ గా గుర్తింపు తెచ్చుకుంది మెగా ఫ్యామిలీ. ఈ ఫ్యామిలీలో నిన్న దీపావళి సెలబ్రేషన్స్ అంబరాన్ని ఉంటాయి. అటు చిరంజీవి ఆయన సతీమణి సురేఖ కొణిదెల సినీ నటులైన వెంకటేష్, నాగార్జున, నయనతార కుటుంబాలను ప్రత్యేకంగా ఆహ్వానించి తమ ఇంట దీపావళి ఆతిథ్యం ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటు మరొకవైపు మెగా బ్రదర్ గా పేరు సొంతం చేసుకున్న నాగబాబు కూడా తన వారసుడితో కలిసి మొదటి దీపావళి పండుగ సెలబ్రేషన్స్ ను తన ఇంట్లో ఘనంగా జరుపుకున్నారు. ంనాగబాబు ఆయన సతీమణి పద్మజ తోపాటు కొడుకు వరుణ్ తేజ్, కోడలు లావణ్య త్రిపాఠి, కూతురు నిహారిక కొణిదెల అందరూ కలిసి తమ ఇంట్లోకి ఈ ఏడాది అడుగుపెట్టిన వారసుడితో తొలి దీపావళి జరుపుకోవడం చాలా సంతోషంగా అనిపిస్తుంది అంటూ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. తాజాగా వారసుడి రాకతో తమ ఇంట్లో దీపాల వెలుగు ప్రారంభం అయ్యిందని.. అలాంటి వారసుడితో కలిసి తొలి దీపావళి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ప్రస్తుతం నాగబాబు , వరుణ్ తేజ్ ఫ్యామిలీకి సంబంధించిన ఈ దీపావళి సెలబ్రేషన్స్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.ఫ్యామిలీ అంతా ఒకే చోట చేరి ఇలా సంతోషంగా గడపడం చూసి అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇకపోతే మెగా వారసుడిగా, ప్రిన్స్ హీరోగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన వరుణ్ తేజ్.. ప్రముఖ సినీనటి లావణ్య త్రిపాఠి తో కొంతకాలం పాటు రహస్యంగా ప్రేమాయణం సాగించిన విషయం తెలిసిందే. మధ్యలో సోషల్ మీడియాలో ఈ జంట పై ఎన్నో రూమర్స్ వినిపించినా.. ఎక్కడ కూడా వీరు బయట పెట్టలేదు. కానీ 2023 ద్వితీయార్థంలో నిశ్చితార్థం చేసుకొని అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఆ తర్వాత అదే ఏడాది నవంబర్ 1న ఇటలీలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య డెస్టినేషన్ వివాహం చేసుకున్నారు. ఇకపోతే వీరిద్దరూ తొలిసారి 'మిస్టర్' అనే సినిమాలో నటించారు. ఆ తర్వాత అంతరిక్షం సినిమాతో తమ ప్రేమ బంధం బలపడినట్లు సమాచారం. గత ఏడాది చివర్లో గర్భం దాల్చిన లావణ్య త్రిపాఠి ఈ ఏడాది సెప్టెంబర్ 9వ తేదీన పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఇక 2025 అక్టోబర్ 2న దసరా పండుగ సందర్భంగా తమ కొడుకుకి వాయువ్ తేజ్ అని నామకరణం చేశారు. ప్రస్తుతం కొడుకుతో మధుర క్షణాలను గడుపుతూ ఇటు కెరియర్ లో కూడా బిజీగా మారిపోయింది ఈ జంట. వరుణ్ తేజ్ సినిమాల విషయానికి వస్తే.. చివరిగా మట్కా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన వరుణ్ తేజ్.. ఈ సినిమాతో డిజాస్టర్ ను చవిచూశారు. ఇప్పుడు తొలిసారి మేర్లపాక గాంధీ దర్శకత్వంలో హారర్ కామెడీ జానర్లో ఒక సినిమా చేస్తున్నారు. అలాగే దర్శకుడు విక్రమ్ సిరికొండతో కూడా ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ చేస్తున్నట్లు సమాచారం. లావణ్య త్రిపాఠి సినిమాల విషయానికి వస్తే.. తల్లి అయిన తర్వాత ఇటీవల విడుదలైన చిత్రం థానల్. అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలైన ఈ తమిళ్ క్రైమ్ సస్పెన్స్ సర్వైవల్ థ్రిల్లర్ ఇది. ఈ చిత్రం తెలుగు, తమిళ్, హిందీ భాషలలో ఏకకాలంలో విడుదలైంది. ఇప్పుడు ఈమె సతీ లీలావతి చిత్రంతో పాటు సొరంగం అనే చిత్రంలో కూడా నటిస్తోంది.



# రవితేజ 'సార్'.. కచ్చితంగా అలా ఉండేది కాదు..!



కొన్ని కథలు రాసుకున్నప్పుడు ఒక హీరోకి అనుకుని తీరా అతనితో కుదరక వేరే హీరోతో చేసి సక్సెస్ కొడతారు. అలానే రెండేళ్ల క్రితం వచ్చిన సార్ సినిమా కూడా డైరెక్టర్ వెంకీ అట్లూరి అసలు ఆ కథని ఒక హీరోకి రాసుకుంటే అది కాస్త ఆ హీరో వేరే కమిట్మెంట్ ల వల్ల మిస్ అవ్వడంతో ధనుష్ దగ్గరకి వెళ్లింది. ఐతే సార్ సినిమా వెంకీ అట్లూరి ముందు చెప్పింది ఎవరికంటే మన మాస్ మహరాజ్ రవితేజకి అని తెలుస్తుంది. లేటేస్ట్ గా మాస్ జాతర ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో భాగంగా వెంకీ అట్లూరి యాంకర్ గా రవితేజ స్పెషల్ చిట్ చాట్ చేశాడు. రవితేజ అలాంటి డిఫరెంట్ అటెంప్ట్ చేసిన ప్రతిసారి.. అందులోనే సార్ కథ ముందు రవితేజ గారితో చేయాలని అనుకున్నా కానీ ఆయన డేట్స్ కుదరక ధనుష్ గారితో చేశా అన్నాడు వెంకీ. ఐతే రవితేజ తో సార్ వెంకీ ఈ అటెంప్ట్ ఎలా చేయాలని అనుకున్నాడన్న డౌట్ మొదలైంది. ఎందుకంటే రవితేజ అలాంటి డిఫరెంట్ అటెంప్ట్ చేసిన ప్రతిసారి కూడా అంతగా వర్క్ అవుట్ అవ్వలేదు. రవితేజ ఏరి కోరి చేసిన సినిమాలు.. స్పెషల్ ఇంట్రెస్ట్ తో చేసిన ప్రయత్నాలు కూడా మిస్ ఫైర్ అయ్యాయి. సార్ కథ.. కథనం కూడా గ్రిప్పింగ్ గా ఉంటాయి. ధనుష్ లాంటి నటుడు ఆ సినిమా చేశాడు కాబట్టి అతని మీద ఎలాంటి ఎక్స్ పెక్టేషన్స్ ఉండవు కాబట్టి వర్క్ అవుట్ అయ్యింది. ఐతే రవితేజ సార్ సినిమా చేసుంటే మాత్రం రవితేజ మార్క్ కామెడీ లేదు, మాస్ యాక్షన్ లేదు, ఎంటర్టైన్మెంట్ లేదని ఆడియన్స్ భావిస్తారు. రవితేజకి కొత్త కథలు.. ప్రయోగాలు చేయాలని ఉంటుంది. కానీ ఫ్యాన్స్ ఆయన్ను అలా ఎంటర్టైనింగ్ సినిమాలే చేస్తే చాలని అంటుంటారు. రవితేజ మాస్ జాతర సినిమాతో కంబ్యాక్.. ఐతే రవితేజ చేసిన కొన్ని ప్రయత్నాలు విఫలం అవ్వడం వల్ల ఇలా జరిగింది కానీ సార్ సినిమా రవితేజ చేసినా ఆయన ఎనర్జీ తోడై ఉండేదని కొందరు ఆడియన్స్ అంటున్నారు. మాస్ రాజా రవితేజ మాస్ జాతర సినిమాతో కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ధమాకా తర్వాత సరైన సక్సెస్ లేని రవితేజ మాస్ జాతర మీద చాలా నమ్మకంగా ఉన్నారు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కిన మాస్ జాతర సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగ వంశీ నిర్మించారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్ గా నటించింది.

# శ్రీలీల లేడీ ఓరియేంటెడ్ అతడితోనా?

తెలుగు అమ్మాయి శ్రీలీల రూటు మార్చిందా? భవిష్యత్ కెరీర్ ని పక్కాగా ప్లాన్ చేసుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకూ తెలుగు సినిమాలతో బిజీగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా వాటిని పక్కన బెట్టిన వైనం తెలిసిందే. టాలీవుడ్ కంటే పరభాషలకే అమ్మడు పెద్ద పీట వేసింది. ఈ క్రమంలోనే బాలీవుడ్ కి వెళ్లింది. టాలీవుడ్ లో అగ్ర హీరోలతో అవకాశాల కన్నా బాలీవుడ్ లో కుర్ర హీరోలు ఉత్తమం అనుకుని ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే అక్కడ రెండు..మూడు సినిమాలు కమిట్ అయిన సంగతి తెలిసిందే. అలాగే కన్నడ, తమిళ చిత్ర దర్శక, నిర్మాతలకు సొగసరి రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. తెలుగు దర్శక, నిర్మాతలు తనకు టచ్ లో ఉన్నా? శ్రీలీల మాత్రం ఇతర భాషలకు టచ్ లో ఉండటం ఇంట్రెస్టింగ్. ఇటీవలే ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తున్నట్లు కూడా ప్రకటించింది. కానీ వాస్తవానికి శ్రీలీలకు ఇంకా సోలోగా సత్తా చాటే స్టామినా లేదు. హీరోయిన్ గా ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది. ఇంకా స్టార్ హీరోయిన్ల జాబితాలో చేరలేదు. అయినా సరే ఆ ఇమేజ్ తో సంబంధం లేకుండా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఒకే చెప్పింది? అంటే శ్రీలీల ఆలోచనలు ఎలా ఉన్నాయి? అన్నది అద్దం పడుతుంది. తమిళ్ డైరెక్టర్ తో ప్రయత్నమా? తనకు తానుగా స్వయంగా ఎదిగే ఆలోచన తనలో కనిపిస్తోంది. కేవలం స్టార్ హీరోల సరసన నటిస్తే వచ్చే ఇమేజ్ తో పని లేకుండా తనకు తానుగా సోలోగా ఎదగాలి అన్న తపన అమ్మడిలో కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఉమెన్ సెంట్రి క్ చిత్రాన్ని లాక్ చేసింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో ఆ బాధ్యతలు తమిళ డైరెక్టర్ మిలింద్ రాజ్ తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. గతంలో ఇతడు 'కాదల్ టూ కల్యాణం', 'అవల్', 'నెట్రికన్' ,' ది విలేజ్' లాంటి చిత్రాలు డైరెక్ట్ చేసాడు. డైరెక్టర్ గా ఈ సినిమాలకు అతడికి మంచి పేరు తీసుకొచ్చాయి. క్లారిటీ వచ్చేదెప్పుడు? అందులో 'ది విలేజ్ 'అన్నది హారర్ చిత్రం. మంచి విజయం సాధించింది. మిగతా మూడు వేర్వేరు జానర్ చిత్రాలు. వాటి రిలీజ్ తర్వాత డైరెక్టర్ గా మాత్రం మిలింద్ బిజీ కాలేదు. పదేళ్ల కెరీర్ లో నాలుగు సినిమాలకే పరిమిత మయ్యారు. అలాంటి డైరెక్టర్ని శ్రీలీల తెరపైకి తీసుకు రావడం విశేషం. ఈ నేపథ్యంలో మిలింద్- శ్రీలీల కాంబినేషన్ లో వచ్చేది హారర్ థ్రిల్లర్ చిత్రమా? లేక మరో జానరా? అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ డిస్కషన్ స్టేజ్ లో ఉందని మాత్రమే శ్రీలీల తెలిపింది. డైరెక్టర్ ఎవరు? అన్నది కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# కళ్యాణ్ రామ్ సర్ప్రైజింగ్ లుక్ అదుర్స్

నందమూరి కళ్యాణ్ రామ్ ఈ ఏడాది 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. విజయశాంతిని ఆ సినిమాలో నటింపజేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. కమర్షియల్గా కళ్యాణ్ రామ్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయినా నటుడిగా ప్రతి సినిమాకు మంచి పేరును సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం నందమూరి కళ్యాణ్ రామ్ మంచి కథల కోసం వెయిట్ చేస్తున్నాడు. ఇప్పటికే ఆయన వద్ద ఒకటి రెండు కథలు ఫైనల్ చేసి ఉన్నాయని, వాటిని త్వరలోనే పట్టాలెక్కించేందుకు రెడీ అవుతున్నాడని సమాచారం అందుతోంది. ఆకట్టుకునే విధంగా నందమూరి కళ్యాణ్ రామ్ ఈసారి సినిమాతో రావాలని ఆశ పడుతున్నాడు. అందుకే కాస్త ఆలస్యం అయినా పర్వాలేదు అని ఈ నందమూరి హీరో వెయిట్ అండ్ సీ అన్నట్లుగా తన సినిమాను లేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నందమూరి కళ్యాణ్ రామ్ లుక్... ఈ గ్యాప్లో నందమూరి కళ్యాణ్ రామ్ కథలు వినడంతో పాటు ఫిజిక్ విషయంలో దృష్టి పెట్టినట్లుగా ఉన్నాడు. అందుకే తాజాగా ఆయన లుక్ ను చూసి చాలా మంది సర్ప్రైజ్ అవుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గ్రీక్ గాడ్ లుక్లో కళ్యాణ్ రామ్ కండలు తిరిగిన బాడీతో వావ్ అనిపిస్తున్నాడు. వయసు పెరుగుతున్నా కొద్ది కళ్యాణ్ రామ్ మరింత హ్యాండ్సమ్గా కనిపిస్తున్నాడు అంటే లేడీ ఫ్యాన్స్ సైతం కామెంట్స్ చేస్తున్నారంటే ఏ స్థాయిలో ఆయన లుక్ ఉందో అర్థం చేసుకోవచ్చు. కళ్యాణ్ రామ్ తాజా మేకోవర్, ఫిజిక్ ను చూస్తూ ఉంటే వచ్చే సినిమాలో ఖచ్చితంగా మంచి సాలిడ్ కంటెంట్తో, సాలిడ్ లుక్తో కనిపించే అవకాశాలు ఉన్నాయని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కళ్యాణ్ రామ్ కొత్త సినిమా... కళ్యాణ్ రామ్ ప్రస్తుతం ఒక యాక్షన్ ఎంటర్టైనర్ స్క్రిప్ట్ పై వర్క్ చేస్తున్నాడని, ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఆ సినిమా షూటింగ్ ప్రారంభించేందుకు మరో వైపు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎప్పటిలాగే ఈ సినిమాను సైతం నందమూరి తారక రామారావు ఆర్ట్స్ బ్యానర్ పై స్వయంగా కళ్యాణ్ రామ్ నిర్మించే అవకాశాలు ఉన్నాయి. కళ్యాణ్ రామ్ సినిమా ప్రారంభించేందుకు గాను ఇలా ముందస్తు బాడీ బిల్డింగ్ చేస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతానికి సినిమా షూటింగ్ విషయంలో క్లారిటీ లేదు, దర్శకుడు ఎవరు, ఇతర విషయాలపై క్లారిటీ లేదు. కానీ ఆ సినిమాలో కళ్యాణ్ రామ్ లుక్ విషయంలో, ఆయన ఫిజిక్ విషయంలో చాలా క్లారిటీగా ఉంది. ఆయన సాలిడ్ లుక్తో కనిపిస్తాడనే విశ్వాసంను అభిమానులు ఇప్పటి నుంచే వ్యక్తం చేస్తున్నారు.



# కార్తీకమాసోత్సవాల ఏర్పాట్ల సమీక్ష

అక్టోబరు 22 నుంచి నవంబరు 21 వరకు
కార్తీకమాసోత్సవాలు
కార్తీకమాసోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు
ప్రణాళికబద్ధంగా క్యూలైన్ల నిర్వహణ
పాతాళగంగ వద్ద పుణ్యస్నానాలకు తగు ఏర్పాట్లు
భక్తులు కార్తీకదీపారాధనలు చేసుకునేందుకు వీలుగా
ఆలయ ఉత్తరమాడవీధిలో మరియు గంగాధర మండపం
వద్ద అవసరమైన ఏర్పాట్లు
కార్తీకమాసమంతా కూడా ఆర్జిత అభిషేకాలు
గర్భాలయ,సామూహిక అభిషేకాలు నిలుపుదల
యం. శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి



శ్రీశైలం(విజయసారథి);అక్టోబరు 22 నుంచి నవంబరు 21 వతేదీ వరకు కార్తీకమాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. ఈ సందర్భంగా కార్తీకమాసోత్సవాల ఏర్పాట్లను మంగళవారం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షించారు. ఈ సమావేశంలో ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం. నరసింహారెడ్డి, అన్ని శాఖల అధిపతులు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ఈ సమీక్షలో భక్తులకు దర్శనం ఏర్పాట్లు, మంచినీటిసరఫరా, పాతాళగంగలో పుణ్యస్నానాలకు ఏర్పాట్లు, భక్తులు తలనీలాలు సమర్పించేందుకు కల్యాణకట్టలో ఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వైద్యఆరోగ్యసేవలు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్యం ఏర్పాట్లు మొదలైన అంశాల గురించి కార్యనిర్వహణాధికారివారు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కార్తీకమాసంలో ప్రతీసోమవారం మరియు కార్తీకపౌర్ణమిరోజున జరిగే పుష్కరిణి హారతి, లక్షదీపోత్సవం, పౌర్ణమినాటి జ్వాలాతోరణోత్సవం, అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా కార్యనిర్వహణాధికారివారు సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ప్రతీరోజు వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.00ల వరకు దర్శనాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 10.30ల వరకు కూడా దర్శనాలను కొనసాగాలన్నారు. కాగా సాధారణ భక్తుల సౌకర్యార్థం కార్తీకమాసమంతా కూడా గర్భాలయ అభిషేకాలను మరియు సామూహిక అభిషేకాలను పూర్తిగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. కార్తికమాసంలో శని,ఆది,సోమవారాలు మరియు పర్వదినాలలో ( 16 రోజులపాటు) అమ్మవారి అంతరాలయంలో నిర్వహించు కుంకుమార్చనలు ( రూ. 1000/- రుసుము) కుంకుమార్చనలను ఆశీర్వచన మండపంలో నిర్వహించాలన్నారు. రుద్రహోమం, చండీహోమం, సాక్షిగణపతిహోమం, నిత్యకల్యాణం మొదలైన ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. కాగా క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాటలు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్యూకాంప్లెక్సులో అల్పాహారం, బిస్కెట్లు, మంచినీటిని నిరంతరం అందిస్తుండాలన్నారు. పర్వదినాలలో క్యూలైన్లలో వేడిపాలను కూడా అందజేయాలన్నారు. ప్రతీరోజు కూడా ఉదయం గం. 10.45ల నుంచే అన్నప్రసాదవితరణను ప్రారంభించాలన్నారు. సాయంత్రం గం. 7.00ల నుంచి భక్తులకు అల్పాహారం అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న 7 ప్రసాదాల విక్రయకేంద్రాలకు అదనంగా రద్దీని బట్టి మరో 3 లేదా 4 కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని లడ్డు ప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కార్తీకమాసంలో భక్తులు పుణ్యస్నానాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా పాతాళగంగ వద్ద అవసరమైన ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా ఉండాలన్నారు. పాతాళగంగ వద్ద శౌచాలయాల నిర్వహణ, పారిశుద్ధ్యం, అదనపు లైటింగ్ ఏర్పాట్లు, ఈత నిపుణుల ఏర్పాట్లు మొదలైన అన్నీ కూడా ఎటువంటి లోటు లేకుండా ఉండాలన్నారను. భక్తులు సమాచారం తెలుసుకునేందుకు అవసరమైన అన్నీ ప్రదేశాలలో కూడా మరిన్ని సూచికబోర్డులు ఉండాలన్నారు. ఆలయ ఉత్తరమాడవీధిలోనూ మరియు ఆలయ ముందుభాగంలోని గంగాధర మండపం వద్ద భక్తులు కార్తీక దీపరాధనకు తగు ఏర్పాట్లు వుండాలన్నారు. కార్తీకమాసంలో నిర్వహించబడే లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలను, జ్వాలాతోరణోత్సవాన్ని, కృష్ణమ్మహారతి కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన కోటిదీపోత్సవం మరియు తెప్పోత్సవ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లు ఉండాలన్నారు. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు కోటిదీపోత్సవానికి, పాతాళగంగ వద్ద తెప్పోత్సవానికి ఆయా ఏర్పాట్లన్నీ ముందస్తుగానే పూర్తి చేయాలన్నారు. స్థానిక పోలీస్‌శాఖ వారి సహకారంతో భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా వాహనాల క్రమబద్ధీకరణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన వీధులు మొదలైన చోట్ల చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగిస్తుండాలన్నారు. కార్తీకమాసోత్సవాలలో దేవస్థానం సిబ్బందికి అదనపు విధులు కేటాయించడం జరిగిందని, సిబ్బంది అందరు కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.

# ఉద్యానవన శాఖ యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు శిక్షణ సమావేశం



.కాకినాడ(విజయసారథి):కిర్లంపూడి మండలంలో బూరుగుపూడి గ్రామంలోలో ఉద్యాన పంటలలో సమగ్ర సస్యరక్షణ మరియు మేలైన ఎరువుల యాజమాన్య పద్ధతులు గూర్చి రైతు శిక్షణా కార్యక్రమం ఉద్యాన శాఖ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్. వెంకట నరసింహరావు , ఉద్యాన పంటలలో పాటించవలసిన ఎరువుల యామాన్యం గురించి రైతులకు వివరించారు.ఉద్యాన పంటలు సాగు చేయటం ద్వారా రైతు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. అరటి లో వచ్చే దుంప పుచ్చు నివారణకు సూడోమోనాస్ శిలీంద్రాన్ని మొక్కకు 50 గ్రాములు చొప్పున వేసుకోవాలని తెలిపారు . రసాయన ఎరువుల వాడకం తగ్గించి జీవన ఎరువులుఅయినటువంటి ఫాస్పరస్ సొల్యూబులిజింగ్ బ్యాక్టీరియా ఆజటోబ్యాక్టర్ , ఆజోస్పైరిల్లమ్ ఇనాక్యూలంట్ వాడటం వలన పంటకు ,భూమి సారానికి లాభం ఉంటుందని తెలిపారు.ఉద్యాన పంటలలో సర్పిలాకార తెల్ల దోమ నివారణకు వేప నూనె పిచికారీ చేయాలని తెలిపారు.తీగ జాతి కూరగాయలను ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు డైమిథోట్ టు ఎమ్ ఎల్లీ లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలని వివరించారు.పండు ఈగ నివారణకు మిథైల్ యూజినల్ లింగాకర్షక ఎరలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విత్తనాలు/నారు నాటేటప్పుడు విత్తన శుద్ధి చేయాలని వివరించారు. గోనెసంచులు ఉప్పు నీటిలో ముంచి పొలాలలో గట్ల పై వేసుకుంటే నత్తలు పొలంలోకి రాకుండా నివారించవచ్చని తెలిపారు.వరిలో వచ్చే చీడ పీడల నివారణ ,ఎరువుల యాజమాన్యం గురించి,రకాల ఎంపిక గూర్చి రైతులకు వున్న సందేహాలను నివృత్తి చేశారు.ఏలేశ్వరంఉద్యాన అధికారి కె.దివ్యశ్రీ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ రాయితీ లను వివరించారు.తీగ జాతి కూరగాయలు సాగు చేసే రైతులు శాస్వత పందిళ్లు వేస్కోటానికి ఎకరానికి లక్ష రూపాయలు రాయితీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల సాగుకు మొక్కలు 100% రాయితీ మరియు మొదటి నాలుగు సంవత్సరాలకు కలిపి ఎరువులు పురుగు మందులు నిమిత్తం ఎకరానికి 8400/ - ప్రభుత్వ రాయితీ అందిస్తుందని తెలిపారు.కొబ్బరి , ఆయిల్ పామ్ తోటలలో ,కోకో అంతర పంటగా సాగు చేయటానికి హెక్టారుకు 2సంవత్సరాలకు కలిపి 30000 రూపాయల రాయితీ మొక్కలు,ఎరువుల నిమిత్తం ఉందని తెలిపారు.హార్టికల్చర్ కలెక్షన్ సెంటర్ నిమిత్తం 6 లక్షల రూపాయల ప్రభుత్వ రాయితీ రైతులకు అందిస్తుందని తెలియజేశారు.బిందు తుంపర సేద్యంలో ప్రభుత్వ రాయితీలను వివరించారు.అనంతరం క్షేత్రస్థాయిలో కూరగాయల పంటలను పరిశీలించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు .ఈ కార్యక్రమంలో బూరుగుపూడి గ్రామ ఉప సర్పంచ్ పాటం శెట్టి కృష్ణ మూర్తి గారు ,గ్రామ నాయకులు ఆశపు వీరభద్రరావు గారు , పాటంశెట్టి రవి గారు,కుంచె తాతాజీ గారు ,బాలిన వెంకటేశ్వరరావు గారు, పాటంశెట్టి రమేష్ గారు ,కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శి పాలాటి నూకరాజు గారు, గ్రామ ఉద్యాన సహాయకులు హరిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పూర్తి ఆరోగ్యంగా చిన్నారి గీతా సహస్ర

గ్రామంలో సాధారణంగానే ప్రజల ఆరోగ్య పరిస్థితి
ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
అవగాహన లేమితోనే సోషల్ మీడియాలో ప్రచారం
అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా సేవలందిస్తున్నారు
ఎవరైనా సరిగా స్పందించకుంటే కలెక్టరేట్‌కు సమాచారమివ్వొచ్చు
పెనుగంచిప్రోలులో కలెక్టర్ లక్ష్మీశ మూడు గంటల పర్యటన

విజయవాడ,అక్టోబర్21: వైరల్ ఇన్ఫెక్షన్ సోకడంతో చికిత్స తీసుకొన్న చిన్నారి పూర్తిగా కోలుకుందని, గ్రామంలో ఎక్కడా మరో కేసు నమోదు కాలేదని, ప్రజల ఆరోగ్య పరిస్థితి సాధారణంగానే ఉందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలిసి పెనుగంచిప్రోలులో మూడు గంటలపాటు పర్యటించారు. తొలుత వైరల్ ఇన్ఫెక్షన్ సోకి.. చికిత్సతీసుకొని పూర్తిగా కోలుకున్న చిన్నారి గీతా సహస్ర ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలతో మాట్లాడారు. స్థానికంగా మంచి నీటి సరఫరా వ్యవస్థను, ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే ప్రత్యేక బృందాలు రెండు రౌండ్ల ఇంటింటి సర్వేను పూర్తిచేశాయని.. వైద్యాధికారులు మరో 24 గంటలపాటు ఇక్కడ మరో ప్రత్యేక సర్వే నిర్వహిస్తారని తెలిపారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఏదైనా సమస్య వస్తే వెంటనే ఏఎన్ఎం,



ఆశా సహకారంతో స్థానిక వైద్యాధికారులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కొందరు చిన్న సమస్యలను సైతం తెలిసీతెలియక అవగాహన లేమితో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని.. దీనివల్ల ప్రజలు కలవరపాటుకు గురవుతున్నారన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సేవలందిస్తున్నారని.. ఎవరైనా సరిగా స్పందించకుంటే తమకు సమాచారమివ్వొచ్చని, అధికారుల బృందాన్ని నేరుగా ఇళ్లకే పంపించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటు ఖాళీ స్థలాల్లో ఇష్టానుసారం చెత్త వేయకుండా, కంపచెట్లు పెరగకుండా చూసేందుకు ఆయా స్థలాల యజమానులకు గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు ఇస్తున్నామన్నారు. తాగునీటిని ఎప్పటి కప్పుడు పరీక్షించి ప్రజలకు అందించేలా నిర్దిష్ట మార్గదర్శకాలతో అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ లక్ష్మీశ తనిఖీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పలకరించి.. ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగిపైనా ప్రత్యేకంగా పర్యవేక్షణ ఉంచి ఆరోగ్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ ఆసుపత్రి వైద్యాధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు ఉన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం.

శ్రీశైలం(విజయసారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.



కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## నందీశ్వరస్వామికి విశేషపూజ.



శ్రీశైలం(విజయసారథి):లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# ఆకాశ దీపం

శ్రీశైలం(విజయసారథి): మంగళవారం సాయంకాలానికి పాడ్యమి ఘడియలు రావడంతో ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం వెలిగించబడింది. కాగా కార్తికమాసం ముగింపు వరకు కూడా ప్రతిరోజూ ఈ దీపాన్ని వెలిగించడం జరుగుతుంది.ఆలయ ప్రధాన ధ్వజస్తంభానికి పై భాగమున ఈ ఆకాశదీపం నెలకొల్పడం జరిగింది. అదేవిధంగా ప్రతిరోజు కూడా ధ్వజస్తంభం వద్ద ఈ ఆకాశదీపం వెలిగించడం జరిగింది. కాగా ఈ సాయంత్రం ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. అనంతరం దీపప్రజ్వలన, దీపారాధన జరిపించబడింది. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంతపుణ్యం కలుగుతుందని, వ్యాధులు తొలగి ఆయురారోగ్యాలు చేకురుతాయని చెప్పబడింది.

## పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం

అమరవీరుల సంస్మరణలో సిపి శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం,అక్టోబర్ 21: పోలీసులు లేని సమాజాన్ని మనం ఊహించలేమని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చిచెప్పుకొచ్చారు.విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరులకు జిల్లా కలెక్టర్, సీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. మరణింఇన వారికి నివాళిగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటూ వస్తున్నామని గుర్తుచేశారు. సమాజం సురక్షితంగా ఉంది అంటే పోలీసుల కృషి కారణమన్నారు.

